గుండుగోలనులో క్షీణించిన పారిశుధ్యం..

విజృంభిస్తున్న జ్వరాలు

➤ మిగతా 6వ పేజిలో..



# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేయాలి

➤ మిగతా 5వ పేజిలో..



సూర్యాపేట | శుక్రవారం | 23-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 180 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం

- యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు
- పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

వార్సా,ఆగస్ట్23( నిజం చెపుతాం న్యూస్ )

ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది‘ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్స్‌లరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్–పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్స్‌లరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది‘ అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ‘ చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది‘ అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కితో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో–పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

- అప్పులకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం
- దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.
- పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ
- ఇడి కార్యాలయం ముందు ధర్నాలో సిఎం రేవంత్




- బిఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన
- అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ

హైదరాబాద్,ఆగస్ట్23( నిజం చెపుతాం న్యూస్ )

అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మ ండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు..

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

- రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలసి ఆందోళనలు
- గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది
- చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

హైదరాబాద్,ఆగస్ట్23నిజం చెపుతాం న్యూస్ )

రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ




ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టా÷–గ్గ÷ట్ చేశారు రేవంత్.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

### డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

హైదరాబాద్,ఆగస్ట్23(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో గ్రూప్–2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ - 2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్– 2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నాం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.


గుంతలమయంగా రహదారి

➤ మిగతా 6వ పేజిలో..

# గ్రామ సభలలో ఉపాధి హామీ పనుల ఆమోదం పొందాలి

**గ్రామ సభలకు అంతా సిద్ధం**



పార్వతీపురం, ఆగస్టు 22 (నిజం చెపుతాం ప్రతినిధి) : ఉపాధి హామీ పనుల ఆమోదం కోసం ప్రతి గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురు వారం మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ సభల పై పలు సూచనలు చేశారు. గ్రామ సభల్లో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనేలా మండల అభివృద్ధి అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు వీలున్నంత ఎక్కువ గ్రామ సభలకు హాజరు కావాలని సూచించారు. గ్రామ సభల కార్యక్రమాలన్నీ వీడియోగ్రఫీ చేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాటు జరగకుండా, సభలు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధి హామీలో ప్రస్తుతం జరుగుతున్న పనులను, భవిష్యతు లో చేపట్టబోయే పనులను కూడా తెలియజేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధంగా జరిగే పనులకు, ఉద్యాన వనాల కు ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. గ్రామ స్థాయిలో సంబంధిత సిబ్బంది అందరూ విధిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

# నాగేంద్ర స్వామి పుట్ట ఆదాయం రూ. 1.05 లక్షలు..






నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)22- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామ శివారు జి బి సి రోడ్డు ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానం2 హుండీ లు లెక్కింపు గురువారం జరిగింది. బాపట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్యామల ఆధ్వర్యం లో హుండీ లెక్కింపు జరగగా రూ 1.05. 152 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు. దేవస్థానం మేనేజర్ శ్రీనివాసరావు తోపాటు స్థానిక భక్తులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# నాగబంధం ఉన్న ఆలయం మన అనంతపురం జిల్లాలో....



అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగస్టు 23 ( నిజం చెబుదాం)

అనంతపురం జిల్లా కుందుర్పిలో విజయనగరం కాలంలో నిర్మించిన ఓ పురాతన ఆలయం ఉంది. ఈ ఆలయం పై పలు కథనాలు సామాజిక మధ్యమాలో ప్రచురితం కావడంతో ఎట్టకేలకు పురావస్తు శాఖ అధికారులు ఆలయాన్ని పరిశీలించారు. ఈ ఆలయానికి నాగబంధం ఉన్నట్లు స్పష్టం చేశారు. వైష్ణవ ఆలయం ఉండొచ్చని తెలిపారు. అయితే ఈ ఆలయంలో రహస్య గది ఒకటి ఉండడంతో, ఇది ఒక వండర్ టెంపుల్ గా చరిత్రకారులు పేర్కొంటున్నారు.

# అనంతపురంలో దులీప్ ట్రోఫీ... 2న క్రికెటర్ల రాక



అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగష్టు 23 ( నిజం చెబుదాం ) :

దులీప్ ట్రోఫీకి అనంతపురం సిద్ధమవుతోంది. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు అనంతపురం క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ తెలిపారు. వచ్చే నెల 2న క్రికెటర్లు నగరానికి చేరుకుంటారని చెప్పారు. వారికి మాసినేని మరియు అలెగ్జాండర్ హెూటల్స్ లో వారు బస చేస్తారని వివరించారు. అనంతపురంలో 1962 లో ఇరానీ ట్రోఫీ మ్యాచ్ జరగ్గా 62 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రతిష్టాత్మక మ్యాచ్లు జరుగుతున్నాయిని చెప్పారు.

# మహిళ హత్య కేసు ( మర్డర్ ఫర్ గెయిన్ ) ను 48 గంటల్లో ఛేదించిన హిందూపురం సబ్ డివిజన్ పోలీసులు



శ్రీసత్యసాయి జిల్లా, హిందూపురం :

నిందితుడి అరెస్టు... 13 మేకలు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్, బొలెరో వాహనం స్వాధీనం, మేకల కాపరి అయిన మహిళను చంపి మేకలు ఎత్తుకెళ్లినట్లు విదారణలో వెల్లడి. జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న %ఖూా% గారి ఆదేశాల మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన పెనుకొండ, హిందూపురం డీఎస్పీ గార్లు.హిందూపురం సబ్ డివిజన్ పోలీసులు 48 గంటల్లోనే మేకల కాపరి అయిన మహిళ హత్య (మర్డర్ ఫర్ గెయిన్ ) కేసును ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఇతని నుండీ 13 మేకలు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్, బొలెరో వాహనం స్వాధీనం చేసుకున్నారు. మేకల కాసేందుకు వెళ్లిన మహిళను చంపి ఆమెకు సంబంధించిన 13 మేకలు బొలెరో ద్వారా ఎత్తుకెళ్లినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జిల్లా ఎస్పీ శ్రీమతి రత్న %ఖూా% గారి ఆదేశాల మేరకు పెనుకొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు మరియు హిందూపురం డిఎస్పీ %ఖ. ఎ%. మహేష్ గార్లు మీడియాకు వివరాలు వెల్లడించారు.


## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ కో- ఆర్డినేటర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జి.వి.రావు.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఆగష్టు 22..నిజం చెపుతాం న్యూస్..

మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావు, ఇటీవలే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ గా నూతనంగా పదవి భాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డి. రామచంద్రన్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జి.వి. రావు మాట్లాడుతూ... ప్రొఫెసర్ రామచంద్రన్ నేతృత్వంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ విభాగం మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ప్రొఫెసర్ డి.రామచంద్రన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి విశేష కృషి చేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి. వి. రావు కృషి అభినందనీయం అన్నారు.

## అనంతలో చాగల్ల రిజర్వాయర్ గేట్లు ఎత్తే అవకాశం



అనంతపురం టౌన్ ప్రతినిధి ఆగస్టు 24 ( నిజం చెబుదాం)

అనంతపురం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పెద్దపప్పూరు మండలంలో పెన్నా నదిపై నిర్మించిన చాగల్ల రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వరద నీరు చేరుతోంది . రిజర్వాయర్ కు మరో ఐదు అడుగులు నీరు చేరితే గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దిగువ గ్రామాల్లో ఇప్పటికే మైకులు దండోరాల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు.

# మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం...



నిజం న్యూస్( గుంటూరు) 22- ఆగస్టు

గుంటూరు జిల్లా,మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా గురువారం గుంటూరు పట్టణంలో రాష్ట్ర చిరంజీవి యువత నాయకుడు తన్నీరు కిషోర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువు రు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం తన్నీరు కిషోర్ మాట్లాడుతూ చిరంజీవి ఆశయ సాధనలో భాగంగా సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో నామా శశికాంత్, జనసేన పార్టీ నాయకులు, మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకు ఇసుక అందించుటకు చర్యలు




ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహణ

పార్వతీపురం, ఆగష్టు 22(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక సరఫరా పథకంలో భాగంగా ప్రజలకు తక్కువ ధరకు వేగవంతంగా ఇసుక అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో జిల్లాలో అమలుచేస్తున్న కార్యక్రమాలను వివరించారు. విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భామిని మండలంలో గల కాట్రగడ్డ ఇసుకర్యాంపు నుండి ఇసుక తీయుటకు కావలసిన అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ఇసుక తీయుచార్జీలు, రవాణాచార్జీలు మాత్రమే వసూలు చేసి ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుకను అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. చార్జీలు కూడా సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీని ఆదేశించినట్లు తెలిపారు. 10 కి.మీ. , 25 కి.మీ. వరకు స్థిర చార్జీలు నిర్ణయించబడతాయని, తదుపరి దూరాన్ని బట్టి కి.మీ. వారీగా చార్జీలు చెల్లించవలసిఉంటుదన్నారు. మెట్రిక్ టన్నుకు కనీస ధర 400 రూపాయలు లోపుగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్టాకు పాయింటు వద్ద బుకింగు కార్యాలయం ఏర్పాటుచేసి, స్లాటు కేటాయిస్తారని, ఆ సమయంలో మాత్రమే వాహనం ఇసుక పొందవలసిఉంటున్నారు. స్టాకు పాయింటు వద్ద పోలీసు పోస్టు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్టాకు సంబంధించి పూర్తి రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పి.ఎం జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ (పివిటిజి)ల సమీకృత అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. తాగునీరు, విద్య, ఆరోగ్యం, గృహాల కల్పన శత శాతం కల్పించుట లక్ష్యంగా, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ జీవన ప్రమాణాలలో మంచి మార్పులు తీసుకువచ్చుటకు కుటుంబం యూనిట్ గా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రహదారులు అనుసంధానం కాని గిరిజన ఆవాసాలకు రహదారులు నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు.

# " గిరి విద్యార్థుల మృతికి" కారణమైన ఆశ్రమ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి!



ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోండి

భారతీయ ఆదివాసుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గడుతూరి రామ్ గోపాల్

నిజం న్యూస్ (ఆగస్టు 22) గూడెం కొత్త వీధి అల్లూరి జిల్లా

గిరిజన విద్యార్థుల మరణాలకు కారణం అయిన పరిశుద్ధాత్మ అగ్ని స్థుతి ఆరాధన ట్రస్ట్, కోట ఉరట్ల మండలం, అనకాపల్లి జిల్లా అనాధ ఆశ్రమ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామగోపాల్ గడుతూరి, అధ్యక్షుడు, భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ప్రకటనలో డిమాండ్ చేసారు. కలుషిత ఆహారం తిని సోమవారం మృతి చెందిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 100 మంది పిల్లలు కలుషిత ఆహారం తిని అశ్వస్థతకు గురి కావటం బాధాకరం అని, ఈ ఘటన ఎలా జరిందనే విషయంపై అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ లు సమగ్ర విచారణ చేపట్టాలని, ఇందుకు బాధ్యులైన నిందితులను గుర్తించి మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు. తమ పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్తారనుకున్న తల్లి తండ్రుల ఆశలను అనాధ ఆశ్రమ నిర్వాహకులు నేల పాలు చేసారన్నారు. కలుషిత ఆహారం తిని అశ్వస్థతకు గురైన విద్యార్థులను ఆసుపత్రికి తీసుకు వెళ్లకుండా తల్లి తండ్రులకు ఫోన్ చేసి వారి వారి ఇళ్లకు తీసుకు వెళ్ళమని చెప్పడం సరికాదన్నారు, సంఘటన జరిగిన వెంటనే సమీపంలో గల ఆసుపత్రికి తీసుకొని వెళ్లి ఉంటే ఆ నలుగురు విద్యార్థుల ప్రాణాలు నిలిచేవన్నారు. సంబంధిత శాఖల ఉన్నత అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఈవిధంగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతామని, ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థుల తల్లి తండ్రులను మాయమాటలతో మభ్యపెట్టి ఆశ్రమాల నిర్వాహకులు ఆశ్రమాలలో చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులు ఇటువంటి వారి వలలో పడవద్దని ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలు, దళిత మరియు గిరిజన విద్యార్థులకు మంచి విద్యనందించడానికి పాఠశాలలు, కళాశాలలు మరియు వసతిగృహాలు మంజూరు చేసిందని అటువంటి వాటిలోనే తమ పిల్లలను చేర్పించాలని హితవు పలికారు. మరణించిన పేద గిరిజన విద్యార్థుల కుటుంభాలను ఆర్ధికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

# పాలకులు,అధికారుల నిర్లక్ష్యమే కైలాసపట్నం మారణ హెూమం:ఆదివాసీ పార్టీ



నిజం న్యూస్ (ఆగస్టు 22)గూడెం కొత్తవీధి అల్లూరి జిల్లా

పాలకులు,అధికారులు నిర్లక్ష్యమే కైలాస పట్నం మారణ హెూమానికి కారణమని భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా,కోటవురట్ల మండలం,కైలాసపట్నం లో జరిగిన ఆదివాసీ పిల్లల మారణ హెూమం మీద స్పందిస్తూ అనాధాశ్రమం పేరుతో మన్యంలోని ఆదివాసి పిల్లల్ని తీసుకెళ్లి చదివిస్తామని చెప్పడంతో అమాయక ఆదివాసీలు తమ పిల్లల భవిష్యత్తు బంగారంగా ఉంటుదని భ్రమపడి పంపించడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని,మన్యంలో ఉన్న విద్యాలయాల్లో పిల్లలకు చదువుకోవడానికి సీట్లు ఇవ్వకపోవడంతో ఇలాంటి ఆశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. ఏజెన్సీలో చదువుకోవాల్సిన పసిపిల్లలు మైదానంలో ఇరుకు గదుల్లో కనీస సౌకర్యాలు లేని హాస్టల్స్ లో ఉంటున్నారంటే ఇది ఖచ్చితంగా ప్రభుత్వాల నిర్లక్ష్యం. పాలకులు అధికారులు తమకు పట్టనట్టు ఉండటమే,కోటవురట్లో జరిగిన సంఘటనతో మన్యంలో ప్రతి మండలంలో సర్వేలు చేసి అనుమతులు లేని, రికార్డు లేని అనాధాశ్రమాలను సీజ్ చేయటం చూస్తుంటే అసలు మన్యంలో ఏం జరుగుతుందో తెలియని స్థితిలో అధికారులు ఉంటున్నారు.అనాధాశ్రమాలు పేరుతో నడుపుతున్న హాస్టల్స్ లో గాని, స్కూల్స్ లో కానీ విద్యార్థులు నిజంగా అనాధలా? అనాధలైతే వాళ్లెవరో ఆశ్రయం కల్పించడమేమిటి, ఇంత పెద్ద ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవటంలేదు. ఆదివాసీలు చిన్న తప్పిదం చేస్తే వెంటనే పట్టుకొని అధికారులు, నిర్లక్ష్యంగా ఆశ్రమాలు నడుపుతుంటే పట్టుకోలేని దీనస్థితిలో అధికారులు ఉండడం బాధాకరం. దీనికంతటికి కారణం అధికారులు కాసులకు కక్కుర్తి పడి పనిచేస్తున్నారు, అలాగే ఆదివాసి హక్కులు చట్టాలు కాలరాస్తున్నారని గత కొన్నేళ్లుగా ఆదివాసి జెఏసి పోరాటం చేస్తూ, ఫిర్యాదులు చేస్తుంటే పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారు.ఆదివాసి హక్కుల్ని, చట్టాల్ని కాలరాస్తూ,చట్టాలకు వ్యతిరేకంగా శాశ్వత భవనాల నిర్మాణం జరుగుతుంటే ఆదివాసీలుగా,ఆదివాసీ సంఘాలుగా మేము ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటే ఈ ప్రభుత్వాల మీద,పాలకులమీద,అధికారులమీద నమ్మకం ఎలా ఉంటుందని,చనిపోయిన పిల్లల కుటుంబీకులకు నష్టపరిహారం ఇస్తే ఆ పిల్లలు తిరిగివస్తారా,డబ్బులతో ప్రాణాలు తేలేరు కదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

# మీకు ఎవరైనా ఆగర్భ శత్రువు ఉన్నాడా? వాడు రోజు కృషించి కుక్క చావు చావాలి అనుకుంటున్నారా..




అయితే వాడికి రోజు కాగితం కప్పులో టి తాగించండి. చట్టానికి దొరక్కుడా కోల్డ్ మర్డర్ గా ఎవరినయినా చంపాలని అనుకుంటున్నారా.

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)22- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు అయితే వాడికి రోజు కాగితం కప్పులో టి తాగించండి. వాడు క్యాన్సర్ తో కుక్క చావు చస్తాడు.మేముకూడా రోజు కాగితం కప్పులోనే టి తాగుతున్నాము కదా అంటారా? అయితే మిమ్మల్ని క్యాన్సర్ తో చంపాలని చాయి బండి వాడు కుట్రపన్నుతున్నాడు. కాగితం కప్పులో టి తాగిగే డిగ్నిటీ అని అనుకుంటే మీరు 'కప్పులో కాలు వేసినట్లే.' గాజు గ్లాస్ లో టి తాగితే ఇతరులు ఎంగిలి అంటుకుంటుంది అనుకుంటే మీకు సైన్సు మీద సరైన అవగాహన లేనట్లే.ఇవి నేను చెప్తున్న మాటలు కాదు. మొన్న లండన్లో జరిగిన అంతర్జాతీయ క్యాన్సర్ సెమినార్లో నూటికి నూరు మంది సైంటిస్ట్ లు చెప్పిన నిజమిది. ఇండియాలో చదువుకున్న వాళ్లు కూడా కాగితం కప్పులల్లో టీ లు, కూల్ డ్రింక్ లు తాగుతూ క్యాన్సర్ ని కొనుక్కుంటున్నారు, వాళ్ళను ఎడ్యుకేట్ చేసేందుకు గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడం దంలేదు అని బాధపడ్డారు. ఎయిడ్స్ నివారణ కోసం కండోమ్ లు పంచిన ప్రభుత్వం క్యాన్సర్ నివారణచేసేందుకు గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడండం లేదు అని బాధపడ్డారు.పింగాణి కప్పులు, గాజు గ్లాస్ లో టి ఇస్తే వాటిని కడగాలి. దానికోసం నీళ్ళు కావాలి. పని వాళ్లు కావాలి. కాబట్టి బండివాడు కాగితం కప్పులో టి ఇచ్చి క్యాన్సర్ ని మీకు పది రూపాయలకు అమ్ముతున్నాడు.మీరు ఎప్పుడైనా కాగితం తయారు చేసే ఫ్యాక్టరీ కి వెళ్ళరా? ఒకసారి వెళ్లి చూడండి. జీవితంలో మీరు కాగితం కప్పులో టి తాగరు. కాగితం తయారు చేయడానికి మురికి కాలువలో ప్రవహించే నీళ్ళు వాడతారు. వాటర్ ట్యాంక్ నాచుతో కంపు వాసనతో ఉంటుంది. దాని నిండా పురుగులే. చనిపోయిన ఎలుకల ఎముకలు తేలుతాయి. రా మేటిరియల్ని కుల్లబెడతారు. కాళ్ళతో తొక్కి మెత్తగా చేస్తారు. దాదాపు 15 రకాల కెమికల్స్ వాడుతారు. అందులో ఆసిడ్ లాంటి విషపూరిత కేమికల్స్ ఎక్కువ. కాగితం కప్పు మెత్తబడుకుండ ప్లాస్టిక్ తో చేసిన ఫెవికాల్ లాంటి కెమికల్ గమ్ కూడా వాడతారు. ఆ కాగితంలో చేసిన కప్పులో వేడి వేడి టీ పోయగానే చాలా రకాల కేమికల్స్ బయటికి వచ్చి టీ లో కలుస్తాయి. మీరు గమనించండి. టి కప్పులో తాగే టి కంటే కాగితం కప్పులో తాగే టి కొంచం చేదుగా ఉంటుంది. అవే అడ్డమైన కెమికల్స్. సాటి మనిషి ఎంగిలి కప్పులో మనం కూడా టి తాగితే చిన్నా చితక రోగాలు రావచ్చుగాకా.కానీ ప్రాణాంతక మైన క్యాన్సర్ రాదు.లివర్ చెడిపోయి మీరు డాక్టర్ దగ్గరికి వెళ్ళితే ముందుగా"మీరు సిగరెట్లు కాలుస్తారా? మందు తాగుతారా"అని అడుగుతాడు. అలాగే ఇప్పుడు క్యాన్సర్ పేషెంట్లు వెళ్ళగానే అడిగే మొదటి ప్రశ్న "మీరు కాగితం కప్పులో టి తాగే వారా"అని.కాగితం కప్పులకు గుడ్ బై చెప్పి క్యాన్సర్ కి దూరంగా బ్రతుకుదాం.

## మాలల్లో మనువాదుల సంఖ్య పెరిగిందన్న మందకృష్ణ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి..

**అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిభ్ రోషన్.**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 22 (నిజం చెపుతాం): హైదరాబాదులో బుధవారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో క్రాస్ టాక్ విత్ మందకృష్ణ జర్నలిస్టులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ,మాల సామాజికవర్గాన్ని ఉద్దేశించి మేధావివర్గం, రాజకీయ నాయకుల్లో మనువాదుల సంఖ్య ఎక్కువ అయ్యిందన్న వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసుకోవాలని.సంస్థాన్ నారాయణపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిభ్ రోషన్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ మాల సామాజికవర్గంలోని మేధావి వర్గం,రాజకీయ నాయకులు సబండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం,ఎన్నో ఉద్యమాలు చేశారని.పేదప్రజల జీవితాల్లో,అణగారిన వర్గాల ప్రజల్లో,పేదరికం,అంటరానితనంపై తిరుగులేని పోరాటం చేసి పేదప్రజల పక్షాన వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంతో కృషి చేశారని,వాళ్లు కేవలం మాల సామాజికవర్గనికే తమ మేధస్సును ఉపయోగించలేదని సబండ వర్గాల భాగు కొరకు జీవితాలనే త్యాగం చేసిన చరిత్ర మాలసామాజిక వర్గ మేధావివర్గానికి ఉన్నదన్న విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు.

మందకృష్ణ మాదిగ,మాల సామాజికవర్గంలోని మేధావివర్గం,రాజకీయ నాయకులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని.మీ కుల ప్రయోజనాల కొరకు మీరు చేసే పోరాటం ఫలించాలనే ప్రక్రియలో మా మాల సామాజికవర్గాన్ని,మేధావివర్గాన్ని,రాజకీయనాయకుల్ని అవమానపరుస్తు, అగౌరవపరుస్తూ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని తెలిపారు. మాలల్లో మనువాదుల సంఖ్య ఎక్కువ అయిందన్న అట్టి వ్యాఖ్యలను వెంటనే మందకృష్ణ మాదిగ ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## అదానీ మెగా కుంభకోణం పై జెపిసి వేసి విచారణ జరిపించాలి

**టీపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్**




నాంపల్లి,ఆగస్టు 22 (నిజం చెపుతాం): ఏఐసీసీ పిలుపుమేరకు టిపిసిసి ఆధ్వర్యంలో హైదరాబాదు లోని ఈడీ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్. మాట్లాడు తూ అధాని అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ చేపట్టాలని సెబి చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాని అక్రమాలపై విచారణ చేయాల్సిన సెబీ పెద్దలే ఆయన కంపెనీలో పెట్టుబడులు పెట్టారని ఆరోపణలు ఉన్నాయి.హింన్డెన్ బర్గ్ అనే సంస్థ అధాని అక్రమాలపై ఆధారాలు కూడా బయటపెట్టింది.ప్రధాని అదానీ వేరు కాదు ఇద్దరు కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని ప్రజల ఆస్తులను కాజేస్తున్నారని రాహుల్ గాంధీ, చెప్పడం తో బీజేపీ ప్రభుత్వం వారి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసింది కాంగ్రెస్ గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారు.అధాని అవకతవకలపై చర్యలు చేపట్టాల్సిన సెబి పెద్దలే అతనితో చేతులు కలపడం బాధాకరం.దేశ సంపదను ఆధాని,కొల్లగొడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజలకు దిక్కెవరు.పది ఏళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది కాంగ్రెస్ 100 రోజుల్లోనే చేసి చూయించాం.

సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులందరికీ మాఫీ చేస్తాం.అదాని సక్రమ వ్యాపారాలు చేస్తే అభ్యంతరం లేదు. పెట్టుబడులకు,దోపిడీకి ఎంతో తేడా ఉంది.ఈ వాస్తవాన్ని బిఆర్ఎస్ గుర్తించాలి.ఆధాని అక్రమాలపై తమ వైఖరి ఎంటో బిఆర్ఎస్ స్పష్టం చేయాలన్నరు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాశ్ నేత,అధికార ప్రతినిధి బైకని లింగం యాదవ్,ఆదివాసి కన్వీనర్ కిషన్ నాయక్,వెంకట్,శ్రీను,రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి



వలిగొండ ఆగస్టు 22 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణ కేంద్రంలో స్థానిక చౌరస్తాలో గురువారం బిఆర్ఎస్ మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. రైతన్నకు అండగా నిరసన కార్యక్రమం చేపట్టారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు తప్పకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పడమటి మమతా, మాజీ సర్పంచులు పసల అన్నమేరి, మద్దెల మంజుల, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**



వలిగొండ ఆగస్టు 22 (నిజం చెపుతాం)

బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్స రాలు కాలంలో రైతులను పట్టించుకోని బిఆర్ఎస్ అమరుల కుటుంబాలను ఉద్యమకారులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. రైతులను, అమరుల కుటుంబాలను, త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు అయ్యేది కాదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు.

## మునుగోడు మండలం మహిళా సమైక్య గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి




మునుగోడు ఆగస్టు 22 (నిజం చెబుతాం): మునుగోడు మండల మహిళా సమైక్య వారి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యుల ద్వారా గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూజ పాల్గొని సమాజంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని తెలియజేసినారు. అదేవిధంగా మండల సమైక్య సమావేశంలో పాల్గొని డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు వ్యవహరిస్తున్న విధానాలు, స్నేహితుల మధ్య సంబంధాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం డి మహేశ్వర రావు, ఎం పి ఓ స్వరూప రాణి, ఏపీవో శ్రీను, ఎంఎస్ అధ్యక్షురాలు రుక్మిణి, డి ఎం ఓ శ్రీను, సీసీలు శ్రీనివాస్, శంకర్, ఈ జి ఎస్ టి ఏ ఎస్, ఎంఎస్ ఈసీ సభ్యులు ఎంఎస్ అకౌంటెడ్ రాణి, ఎంఎస్ కంప్యూటర్ ఆపరేటర్ దుర్గ, మునుగోడు ఏఓఎంలు పాల్గొన్నారు...

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



ఆలేరు ఆగస్టు 22 (నిజం చెపుతాం)

అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన నరిగే మత్స్యగిరి కుటుంబానికి అండగా నిలిచిన పోలీసు సిబ్బంది,ఇతరులు కలిపి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ విషాద సంఘటనను నాయిని లాలయ్య యాదవ్,బండారి ప్రసాద్ ముదిరాజ్ లు వాట్సాప్ స్టేటస్ పెట్టడం ద్వారా వారి మిత్రులు తెలుసుకొని డబ్బులు పంపి ఆ చిన్నారుల భవిష్యత్తు కొరకు సహాయం చేయండి జరిగింది.మత్స్యగిరి కుటుంబసభ్యులు సహాయం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించే సంఘర్షణ సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

**కాసుల నరేష్ ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి**



ఆలేరు ఆగస్టు 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బాలుర గిరిజన హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో సైకిల్ యాత్ర కరపత్రం విడుదల చేసిన ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్త సైకిల్ యాత్ర నిర్వహిస్తుందని విద్య అందరికీ అందుబాటులోకి రావాలని చదువుతున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని,ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నిరంతరం మహత్తర ఉద్యమాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదని అన్నారు.ఈ సైకిల్ యాత్ర నిర్విరామంగా 17 మండలాలు 600 కిలోమీటర్లు ఆరు రోజులపాటు సాగుతున్నదని ఈ యాత్రకు మేధావులు,విద్యార్థులు,ప్రజాతంత్ర వాదులు,విద్యా శ్రేయోభిలాషులు అందరూ మద్దతిచ్చి సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్,మండల సహాయ కార్యదర్శి కంతి విక్రమ్,సభ్యులు మల్లికార్జున్,సాయి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రమావత్ పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 22 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణము ప్రకాష్ నగర్ కు చెందిన రమావత్ పద్మ (వయస్సు 44 సంవత్సరాలు) గత కొంతకలముగా అనారోగ్యంతో బాదపడుతూ మొన్న ఉదయం స్వర్గస్తులయినారు. 20 వ తారీఖు నాడు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు అందుబాటులో లేకపోవటం వలన ఈ రోజు వారి స్వగృహమునకు వెళ్ళి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా కమిటీ మెంబర్ చవగాని బిక్షం గౌడ్, మాజీ వైస్ ఎంపిపి అమరావతి సైదులు, పానుగోతు ఈశ్వర్ నాయక్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# చెప్పింది కొండంత చేసింది గోరంత బిఆర్ఎస్ మహా ధర్నా

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 22 (నిజం చెపుతాం)

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మోసం.. చెప్పేది కొండంత చేసింది గోరంత మాత్రమే.. వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలి.. రాష్ట్రంలో కేవలం 40 శాతం మంది రైతన్నలకు కూడా పూర్తి స్థాయిలో అందని రుణమాఫీ.. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి .. వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి.. అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు.. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీసకాలములో పూర్తి చేయాలి.. మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు %ు% బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు దర్నాకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం గురించి అసభ్యకరంగా మాట్లాడిన తీరును ఎండగడుతూ.. తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలభిషేకం చేసి అనంతరం దర్నా కార్యక్రమం నిర్వహించారు.




రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని,రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు,అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్ దగ్గర నియోజకవర్గానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేశారని, వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు.




ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మాజీ ఏఎంసి ఛైర్మన్ %ు% వైస్ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైర0 సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మరియు రైతులు, కౌన్సిలర్లు, %దీ=ూ% పార్టీ ప్రధాన కార్యదర్శులు, రైతు విభాగం నాయకులు, మాజీ ఎంపిపి లు, మాజీ జెడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్లు, బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


## కురంపల్లిలో నేటి నుండి మండల స్థాయి ఆటల పోటీలు....




చింతపల్లి. ఆగస్టు 22 నిజం చెపుతాం.

ఈనెల 23 నుండి 24 వరకు చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అండర్ 14, అండర్ 17 విభాగంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాచారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని. ఎస్ జి ఎఫ్ మండల సాయి పోటీలను రెండు రోజులు నిర్వహించేందుకు కురంపల్లి జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చింతపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబడుచుకోవాలన్నారు. ఇక్కడ నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తామని వారి పేర్కొన్నారు.మండలంలోని ఆయా పాఠశాల నుండి విద్యార్థులను క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు సంసిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెడ్ల శంకర్ గారి కుమారుడిని ఆశీర్వదించిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 22 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణము నాగర్జున నగర్ కు చెందిన తెడ్ల శంకర్ కుమారుడి పెళ్లికొడుకు కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు హాజరై కాబోయే నూతన వరుడిని ఆశీర్వదించారు. రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా కమిటీ మాజీ సభ్యులు చౌగాని బిక్షం గౌడ్, మాజీ వైస్ ఎంపిపి అమరావతి సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి

**కడారు అంజిరెడ్డి**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 22 (నిజం చెపుతాం): రాష్ట్రం లోని జర్నలిస్టుల సమస్యల పరిష్కరించే దిశలో సరి కొత్త పాలసీ రూపకల్పన చేయనున్నట్లు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రకటించిన దృష్ట్యా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేసింది,గురువారం నాడు సచివాలయంలో రాష్ట్ర సమా చార,గృహ నిర్మాణ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి నీ కలసి జర్నలిస్టులకు సంబంధించి పాలసీ రూపకల్పన కు కొన్ని ముఖ్య సూచనల తో కూడిన వినతి పత్రాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడారు అంజి రెడ్డి అందచేశారు.ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, పేర్కొంటూ, జర్నలిస్టుల సమస్యలను,ముఖ్యంగా ఆక్రీడేషన్స్,ఇళ్ల స్థలాలు,సీనియర్లకు ఫించన్,ఇన్సూరెన్స్,హెల్త్ కార్డులు, రైల్వే,బస్ పాస్ లు,ఇత్యాది విషయాలపై రాష్ట్ర వ్యాప్తంగా కల్పించలి అని లేఖ లో పేర్కొన్నట్లు వారు వివరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం




నేరేడు చర్ల 22(నిజం చెపుతాం న్యూస్):

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జానలదిన్న గ్రామస్తురాలు నేరెళ్ల ప్రమీల గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉన్న తనకు నెలకు సరిపడు కిరాణం కూరగాయలు పండ్లు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామస్వామి గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడు పేదవారికి ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తుందని సేవా కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి లయన్స్ క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథం గ్రామస్తులు తక్కెళ్ళ.నాగార్జున, బోయ పవన్ ,శ్రీను, పావని తదితరులు పాల్గొన్నారు.

## అదానీ కుంభకోణంపై జేపీసీ వేసి, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి...రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ నిరసన



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 22 (నిజం చెపుతాం)

కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు, మల్లికార్జున ఖర్గే గారు కేంద్ర ప్రభుత్వం అదానీ కుంభకోణాన్ని కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ, హైదరాబాద్‌లోని ఈడి కార్యాలయం ముందు భారీ నిరసన నిర్వహించారు. ఈ నిరసనలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి , మంత్రులు, ఇతర ప్రముఖ నేతలతో పాటు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. నిరసనలో సెబీ చైర్మన్ రాజీనామా చేయాలని, అదానీ కుంభకోణంపై పార్లమెంటరీ కమిటీ (జె పి సి) వేయాలని డిమాండ్ చేశారు.

## దళిత మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం



వలిగొండ ఆగస్టు 22 (నిజం చెపుతాం)

తిరుమలగిరి పట్టణంలో చేపట్టిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిరసనలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలను సహించేది లేదని, వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వలిగొండ మండల మాల మహానాడు నాయకులు కూచిమల్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో రుణమాఫీ చేయాలని చేపట్టిన రైతు నిరసన దీక్షపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలు రాళ్లతో, కోడి గుడ్లతో దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని గురువారం విలేకరుల సమావేశంలో ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉందని గుర్తు చేశారు. మాజీ దళిత ఎమ్మెల్యే కాబట్టే ఇలాంటి దాడులకు పాల్పడ్డారని, మాజీ దళిత ఎమ్మెల్యే అంటే చులకనబావం ఎందుకని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ఇదేనా ప్రజా పాలన? అని ఎద్దేవా చేశారు. ఇకనైనా దళితులపై దాడులు మానుకోవాలని హెచ్చరించారు.

## కృష్ణవేణి నది హారతిని విజయవంతం చేయండి..

**ఎమ్మెల్యే బాలు నాయక్.**



చింతపల్లి. ఆగస్టు 22నిజం చెపుతాం.

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతమైన నేరే డు గొమ్ము మండల పరిధిలోని పెద్దమునిగల్ గ్రామంలో ఈనెల 24 శనివారం రోజున నిర్వహించే శ్రీశ్రీశ్రీ గంగా సమేత శ్రీ కేదారేశ్వర స్వామి దేవాలయం కృష్ణా నది హారతి వాల్ పోస్టర్ను గురువారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గురువారం విడుదల చేశారు. అన్నదాతలకు ఆరాధ్య దైవమైన దేవాలయం నాగార్జునసాగర్ నిండుకుండలా ఇటీవల కురిసిన వర్షాలకు తొ నికి సలాడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండే త్రాగునీటిని అందించడం జరుగుతుంది అన్నారు. అందుకే ఈ ప్రాజెక్టు మనకు దేవాలయంతో సమానమని అందుకోసం అమ్మవారి దైవ సన్నిధిలో సముద్రునికి నది హారతి ఇచ్చేందుకు అన్ని విధాలుగా సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు తెలియపరిచేందుకు వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నది హారతి కార్యక్రమానికి పలం మండలాల రైతులు నియోజకవర్గంలోని వివిధ మండలాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు శ్రేణులు వివిధ మండలాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దమనగల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగేందర్ రెడ్డి, చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య, సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పీసీసీ కమిటీ సభ్యులు జాల నరసింహారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పట్టణంలో నిర్వహించుచున్న పారిశుద్ధ్యం



సూర్యాపేట ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్

పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఇన్చార్చ్ లోకల్ బాడీస్ (అదనపు కలెక్టర్)శ్రీమతి.బి.ఎస్.లత ఈరోజు పట్టణంలోని వార్డు నెంబర్ 25 సీతారాం పురంనందు ఆకస్మికంగా పరిశీలించారు.డెంగ్యూ నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి సిబ్బందిని అడగగా వారు పట్టణంలో డెంగ్యూ కేసులు నియంత్రణకు ఫాగింగ్,దోమల మందు స్ప్రేయింగ్, నీరు నిలువ గల ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వెయిట జరుగుతుంది అని తెలిపారు.


డెంగ్యూ నివారణలో భాగంగా పారిశుద్ధ్య అధికారులు,సిబ్బంది అప్రమతమయి తగు చర్యలు తీసుకోవాలి అన్నారు. అధికారులు విధుల పట్ల అస్రేద్ధ వహిస్తే తగు చర్యలు తీసుకుంటాము అన్నారు. ఎవరికి ఎలాంటి సెలవులు లేవుఅన్నారు . ఇండ్లలో నీరు నిలువ లేకుండా చూసుకొని దోమలు నియంత్రణ ను దగ్గించాలి అన్నారులిసీతారాంపురం లో డెంగ్యూ కేసులు వొచ్చిన ప్రాంతాలను పరిశీలించారు.రోడ్ల ప్రక్కన ఇండ్ల మధ్య పశువులుకట్టివేయు ప్రాంతంలో నీరు నిల్వలేకుండా చూడాలన్నారు.పశువుల యజమానులు పరిశుభ్రత పాటించక పోతే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగున్నారు.ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యర్ధ వాడని వొస్తువులను తొలిగించుకోవాలి అన్నారు

### నాడు పశువుల కాపరి..

# నేడు పిహెచ్డి హెూల్డర్

## గ్రామానికి ఆదర్శంగా నిలిచినా పేద విద్యార్థి

సూర్యాపేట జిల్లా ఆగస్టు 22 నిజం చెపుతాం న్యూస్




మునగాల మండలం విజయ రాఘవపురం (రామసముద్రం) అనే మారు మూల గ్రామంలో నిరు పేద కుటుంబం జన్మించి,, చిన్నతనంలో చదువు విలువ తెలియక, తమ కుటుంబంలో ఉన్న పశువులను పది సంవత్సరాల వరకు కాపరిగా ప్రయాణం కొనసాగించి తన కుటుంబంలోని పెద్దన్నై ద్వారా తన పాఠశాలలో నేరుగా మూడవ తరగతి లోకి అడుగుపెట్టడం జరిగింది, ఆ రోజు నుండి నేటి వరకు పిహెచ్డి పట్టా పొందే వరకు వెనుతిరగకుండా ప్రయాణం కొనసాగించినాడు, చదువుకునే సమయంలోనే ఉద్యమాలు పాల్గొంటు ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు మనం ఏ సమాజం నుంచి అయితే వచ్చిన ఆ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని భావనతో, సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ, ఇటు చదువులు కొనసాగిస్తూ, ఇటు జీవితంలో ఎన్నో కష్టాలను నష్టాలను ఎదుర్కొంటూ, మన జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్క టే అనే స్ఫూర్తితో దేశంలోనే అత్యంత అయినటువంటి చదువు అయినా పిహెచ్డి కంప్లీట్ చేయడం జరిగింది. అదే సమయంలోనే బి కే పెంటయ్య హాస్టల్లో చేరి విద్యకు ఉండేటటువంటి విలువలను గౌరవాన్ని తెలుసుకొని తన విద్యా ప్రస్థానాన్ని కష్టమైన కానీ కొనసాగిస్తూనే , తను డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే వివాహం చేసుకొని వెంటనే పిల్లలు వైవాహిక జీవితాన్ని గడుపుతూ కొన్ని సంవత్సరాల పాటు ప్రైవేటు టీచర్గా పని చేసి డిగ్రీ అయిపోయిన తర్వాత ఆగిపోయిన తన విద్యను మళ్లీ కొనసాగించి ఎంతో కష్టపడి ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థిగా కొనసాగుతూ కొన్ని సదుపాయాలు లేకున్నా ,..విద్య అందుకోలేని సామాజిక వర్గం అని ముద్ర వేయబడిన కులం నుంచి నేడు అత్యున్నత స్థాయి పీహెచ్డీ పూర్తి చేసి నేడు ఉస్మానియా యూనివర్సిటీ జాగ్రఫీ శాఖ నుంచి ప్రొఫెసర్ లక్ష్మయ్య సార్ గైడెన్స్ లో( అప్లికేషన్ ఆఫ్ జి ఐ ఎస్ అర్బన్ ల్యాండ్ యూజ్ చేంజెస్ ఇన్ సూర్యాపేట మున్సిపల్ ఏరియా నల్గొండ డిస్ట్రిక్ట్ తెలంగాణ ఇండియా) డాక్టరేట్ పట్టాను కత్తి వీరన్న అందుకోవడం జరిగింది. ఈ సమయంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం

సూర్యాపేట ఆగస్టు 22 నిజం చెపుతా %శీ% న్యూస్

వట్టి ఖమ్మంపహాడ్ గ్రామ బిజెపి నాయకులు కాసుల వీరస్వామి కుమార్తె పతానం మహెూత్సవానికి హాజరై వధువును ఆశీర్వదించిన

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు లిసంకినేని వెంకటేశ్వరరావు లి

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తిరుమలగిరి బిఆర్ఎస్ ధర్నాలో... ఉద్రిక్తత

- కాంగ్రెస్ ,బిఆర్ఎస్ నాయకుల మధ్య బాయి... బాయి.
- కాంగ్రెస్ నాయకులు కోడిగుడ్లు రాళ్లతో దాడి



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 22 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా..తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు మొదట కోడిగుడ్లు రాళ్లతో దాడులు చేశారు దీనితో..కారు అద్దాలు ధ్వంసం... పరిస్థితి విషమించడంతో.. లాఠీచార్జి చేసి చెదరగొట్టిన పోలీసులు... తుంగతుర్తిమాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై దాడికి యత్నం. జరిగినట్లు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు కాంగ్రెస్ దాడిలో బండ రామాను గ్రామానికి చెందిన అంజయ్యకు గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్సకు పంపారు. అనంతరం మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి. మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగ యాదవ్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యుగంధర్ రావు దవాఖానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర చేశారని మాజీ మంత్రి దుయ్యబట్టారు . శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై దాడులు చేయడం హేయమైన చర్యని అన్నారు. జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలోముమ్మరంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ...



సూర్యాపేట ఆగస్టు 22 నిజం చెపుతా%శీ% న్యూస్

ఈ నెల 25న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహసభల విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా సభ్యత్వనమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఐతబోయిన రాంబాబు గౌడ్, పాల్వాయి జానయ్య లు అన్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు...

సంఘానికి జిల్లాలో జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ అధిక సంఖ్యలో జర్నలిస్ట్ ల సభ్యత్వాలు కొనసాగుతున్నాయన్నారు.జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కరమే ప్రధాన ఎజెండా గా,ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కి ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా ఈ నెల 25న జిల్లా కేంద్రంలో జరగనున్న జిల్లా మహాసభను విజయవతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు బుక్క రాంబాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీనివాసరావు,నాయకులు ఎరుకల సైదులు గౌడ్, నందిపాటి సైదులు,వేల్పుల ప్రవీణ్,బుక్క ఉపేందర్,బిక్షం రూథర్, గుడపూరి ప్రభు,కొంగల సతీష్ ,బొల్లికొండ సతీష్,సురేష పాల్గొన్నారు...

## మహిళలకు బ్యూటిషియన్‌లో శిక్షణ

...ఈ నెల 28నుండి ప్రారంభం

సూర్యాపేట ఆగస్టు22 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహిళలకు బ్యూటీషియన్ లో నెల రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ప్రోగ్రాం నిర్వాకురాలు శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్వి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రోగ్రాం ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేద, మధ్యతరగతి మహిళల అభివృద్ధిని పెంపొందించేందుకు కేవలం ఒక వేయి రూపాయల నామ మాత్రం ఫీజు తీసుకొని ఆగస్టు 28నుండి సెప్టెంబర్ 28 వరకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానం చేయనున్నట్లు ఆమె తెలిపారు. దీంతో బ్యూటిషన్ గా రాణిస్తూ జీవనోపాధి పొందుతూ భర్తకు అసరగా నిలువచ్చున్నారు.ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్,పాస్ ఫోటో పంపి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9966846111 ను సంప్రదించాలని ఆమె కోరారు.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి




పి.డీ.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్

సూర్యాపేట జిల్లా ఆగస్టు 22 నిజం చెపుతా%శీ% న్యూస్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో పసునూరు మోడల్ స్కూల్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ...పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు 8300 కోట్లు బకాయి ఉన్నాయని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు తగినన్ని నిధులు కేటాయించకుండా విద్యారంగ సంక్షోభానికి ప్రభుత్వాలు కారణం అవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా బకాయిలుగా ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్త ఆందోళనలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు. నాయకులు సంజన, కావ్య,వర్ష, పావని, పూజిత, గణేష్, రాజేష్,సాయి,పండు, పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ పి ఆర్ ఏ కార్యక్రమం




పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 22 నిజం చెపుతాం:

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే ) లో భాగంగా లయోలా అకాడమీ సికింద్రాబాద్ కి చెందిన బి యస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (%ూ=ూ%) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె ప్రోగ్రాం అసిస్టెంట్ మరియు రావే ఇంచార్జ్ ఎ.నరేష్ తెలిపారు. అన్నాజిపురం గ్రామం రైతువేదిక నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు.



అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులకు సిఫార చేసిన మోతాదుల ఎరువుల యాజమాన్యం గురించి మరియు కెవికె గడ్డిపల్లి వారు రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి కార్యక్రమంలో పాల్గొన్న కె వి కె ప్రోగ్రాం అసిస్టెంట్ ఎ. నరేష్ రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈఓ కోడి మురళి, రైతులు సైదిరెడ్డి, నాగిరెడ్డి దామోదర్ , బహదూర్ రెడ్డి, కేశవ్, జానకి రాములు, మహేందర్ మరియు 17 మంది రైతులు, వ్యవసాయ విద్యార్థినిలు లిఖిత శ్రీజ, అశ్రుత, శ్రావణి, లక్ష్మీ హరణి, అఖిల పాల్గొన్నారు.

# రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.**

నేరేడు చర్ల 22 /నిజం చెపుతాం న్యూస్:

రవాణా రంగ%శీ%లో పని చేసే డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారుఆటో డ్రైవర్ వృత్తిని హరిజన, గిరిజన, వెనుకబడి వర్గాల మరియు అగ్రవర్ణాలలోని నిరుపేదలు మాత్రమే ఆ వృత్తిని ఎంచుకుంటారని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటినా ఈనాటికీ అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని, అలాంటి అనేకగ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాక ఆటో డ్రైవర్ల జీవన%శీ% మరింత దుర్భరమైందని, చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం రాక ప్రైవేట్ ఫైనాన్సో అప్పులు చేసి ఆటోలు



నడుపుకుంటున్న వారిని ఈ ఉచిత మహిళా బస్సు పథకం నిండా ముంచిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళఉచిత బస్సు పథకాన్నిమేము వ్యతిరేకించడం లేదని, కానీ ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినందున ఆ మొత్తాన్ని తక్షణమే వారి అకౌంట్లో జమ చేయాలని, 55 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కలిగించాలని ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లు గుర్తించి డ్రైవర్స్ కాలనీ ఏర్పాటు చేసి అందులో వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఆటో డ్రైవర్ల పైన మరియు టాటా ఏసీఈ ల పైన ట్రాఫిక్ పోలీసుల మరియు ఆర్టిఏ ల వేధింపులు ఎక్కువయ్యాయని జిల్లా పోలీసు యంత్రాంగం పై ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కొరకు సిపిఐ మరియు ఏఐటియుసి చేసిన పోరాట ఫలితంగానే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని అదేవిధంగా డ్రైవర్లు కూడా ఏఐటీయూసీ వెనుక ఐక్యమై పోరాటం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట సిపిఐ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఆటో డ్రైవర్లు ఎడ్ల వేణు, దాసరి అంజి, గోపి,వివేక్ ఇంకా అనేక మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ ప్రభుత్వం**

**రైతులను మోసం చేసిన రేవంత్ సర్కార్.**

నేరేడుచర్ల 22 (నిజం చెపుతాం న్యూస్):

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల తాహసిల్దార్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ కాలేదని ధర్నా చేశారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ప్రభుత్వంలోకి రాగానే ఒకే సారీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని వరంగల్ సభలో రాహుల్ గాంధీ చెప్పిన మేరకు రైతుల నిర్ణయానికి కట్టుబడి రెండు లక్షల రుణమాఫీ చేసామని తెలిపారు కానీ ఇంతవరకు హామీ నెరవేర్చలేదు వాయిదాల పద్ధతిలోగా రైతులను ఇబ్బంది పెడుతున్నారు ఇంతవరకు




రాష్ట్రంలో వ్యవసాయం చేసుకునే 40 శాతం మంది రైతులకుకూడా రుణమాఫీ కాలే. రైతులుఅగ్రికల్చర్ ఆఫీసర్ చుట్టూ తిరుగుతున్న పట్టించుకోనివ్యవసాయఅధికారులు. బ్యాంకుల్లోకి కొంతమంది రైతులు వెళ్తే మాఫీ అయిందని వస్తే నీది ఇంకా కాలేదని అధికారులు చెప్తున్నారు.డిసెంబర్ 9న రైతులందరికీ ఒకేసారి రెండు లక్షలురుణమాఫీ చేస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ఎంపీ రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ మీద ఒట్టేసి చెప్పాడని రేవంత్ రెడ్డి పై విమర్శ చేశారు రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ కావాలంటే 49 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని బ్యాంక్ అధికారులు చెప్పారు పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుళ్ళ మీద ఒట్టిపెట్టి రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు పార్లమెంట్ ఎన్నికల సమయంలో రైతులందరికీ ఒకేసారి రుణమాఫీ చేస్తామని సభలో రాహుల్ గాంధీ చెప్పాడని రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎలక్షన్ల టైంలో ప్రతి మీటింగ్ లో తెలిపారు 8 సీట్లు పార్లమెంటులో గెలిచి కూడా రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయకుండా ఆంక్షలు విధిస్తూ మొదటిదపా లక్ష రూపాయలు రెండోదప్ప లక్ష్యా 50వేల రూపాయలు మూడోసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టి 31 వేల కోట్ల అవసరమని క్యాబినెట్లో తీర్మానం చేసి బడ్జెట్లో 26 వేల కోట్ల రూపాయలే పెట్టారు ప్రభుత్వంపై విమర్శించారు

రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరగదని బిఆర్ఎస్ పార్టీ రైతుల రుణమాఫీ 2 లక్షల రూపాయల చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మెడలు ఉంచైనా రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసే విధంగా రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని ధర్నాలో తెలిపారు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గ హుజూర్నగర్ లో కూడా 40 శాతం మందికి రైతులకు రుణమాఫీ కాలేదని నియోజకవర్గాల్లోని రైతులందరూ లబోదిబోమంటున్నారు రుణమాఫీకి అర్హులు అయ్యుండి కూడా మా రుణమాఫీ కాలేదని నియోజకవర్గ ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బ్యాంక్ అధికారులతో మాట్లాడి రెండు లక్షల రుణమాఫీ చేసే విధంగా రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ .మండల పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు నల్గొండ జిల్లా సాహకార సంఘండైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ మాజీ ఎంపీపీ లక్క మల్ల జ్యోతి మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సోమ గాని మురళి మాజీ సింగిల్ విండో చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగయ్య టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్ టిఆర్ఎస్ పట్టణ నాయకులు పిచ్చిరెడ్డి పోరెడ్డి రాంరెడ్డి చిట్యాల శ్రీనివాస్ ఇంజమూరి రాములు పోకబత్తిని శేఖర్ వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి నాగయ్య రాజేష్ప కొణతం శ్రీనివాస్ రెడ్డి వినాయక రావు సుందరయ్య జిలకర రామస్వామి లజపల్లినాగార్జున్ సుదర్శన్ బాలుశీను నాయక్ రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

**-ఎంపీడీవో తేజ రతన్**



ఏలూరు ఆగస్టు 22 (నిజం పత్రిక ప్రతినిధి) దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలోని సర్పంచ్ లకు, కార్యదర్శులకు మంగళవారం పెదపాడు సంపద కేంద్రంలో శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణ సదస్సుకు పెదపాడు ఎంపీడీవో తేజ రతన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూసుస్థిరాభివృద్ధి సాధనకు సర్పంచ్, కార్యదర్శులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత గురించి సర్పంచ్, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. వసంతవాడ విశ్రాంత కార్యదర్శి పరిమి వెంకటరమణ తడికత్త, పొడి చెత్త సేకరణ, సంపద కేంద్రాలలో వర్మి కంపోస్ట్ తయారీ, చెత్త నుండి సంపద తయారీపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సూర్యకుమార్, ఫీల్డ్ టెక్నికల్ కోఆర్డినేటర్ బి శ్యామలరావు, సర్పంచులు పాత ముప్పర్రు మెడబలిమి స్వరూప రాణి సంతోష్ కుమార్, నోరు మాణిక్యం, వట్లూరు గుజ్జుల రత్నకుమారి, కొనికి యుగంధర్, కార్యదర్శులు తోటగూడెం వెంకటేశ్వరరావు, పెదపాడు వినోద్ కుమార్, ఏపూరు వీర శివయ్య, అప్పన్ వీడు పద్మారావు, కొత్తూరు భవాని, నాయుడు గూడెం ధర్మ గోవింద్ తదితరులు పాల్గొన్నారు

# వామ్మో.. ఏంత పెద్ద చేపనో..



అనంతపురం టౌన్ ఆగష్టు 22 (నిజం చొప్పుదాం) : అనంతపురం జిల్లా పెద్దప ప్పురు వద్ద మత్స్యకారులకు భారీ చేప చిక్కింది.మండల పరిధిలోని పెండేకల్లు రిజర్వాయర్ లో చేపలు పట్టగా దాదాపు 25 కేజీల భారీ చేప వలలో పడింది. దానిని విక్రయించేందుకు యాడికి తీసుకువెళ్లారు. ఈ చేపను చూసేందుకు జనం ఎగబడ్డారు. మరికొందరు సెల్ఫీలు తీసుకున్నారు

# నేడు మండలంలో గ్రామసభలు: ఎంపీడీవో శ్రీనివాసరావు

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)22- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై నేడు శుక్రవారం పొన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలలో 2024 - 25 సం. లో కొత్త పనుల గుర్తింపు, కూలీల హక్కులు ఉపాధి హామీపై అవగాహన తదితర అంశాలపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని కోరారు.

# మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ బదిలీ




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)22- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్లు బదిలీల్లో భాగంగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ బదిలీ అయ్యారు. తదుపరు ఆదేశాల వచ్చేవరకు కమిషనర్ నయుం అహ్మద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ క్వార్టర్ లో రిపోర్ట్ చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనిల్ సింగాల్ ఆదేశాలు జారీ చేశారు.

# డ్రైవర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)22- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పశు సంచార అంబులెన్స్ (1962) వాహనాల్లో ఖాళీగా ఉన్న పైలెట్లు (డ్రైవర్స్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజరు కృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పైలట్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, హెవీ లైసెన్సు లేదా బ్యాడ్జి లైసెన్స్ ఉండాలని, రెండేళ్ల అనుభవంతో పాటు 35 సంవత్సరాలు మించకూడదన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల తేది28, 29న ఉదయం 9 గంటలకు గుంటూరు జిల్లా, పాత పొన్నూరు పశుసంవర్ధక ఆసుపత్రి కార్యాలయంలో 1962 ఆఫీస్ లో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు 9849316076 నంబరును సంప్రదించాలని జిల్లా మేనేజరు కృష్ణ టియల్ బొనిగల ప్రసన్నకుమార్ కోరారు.

# గుంతల మయంగా రహదారి






పెన్ పహాడ్ ఆగస్టు 22 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల పరిధిలో జాతీయ రహదారి గుంతల మయంగా దురాజ్పల్లి- గరిడేపల్లి ఆర్ అండ్ బి రహదారి ప్రమాదకరమైన గుంతలు పడడంతో బాటచారులు వాహనదారులు నరకయాతన పడుతున్నారు పెన్ పహాడ్ మండలంలో మాచారం రహదారికి ఇరువైపులా గుంతల మయం కావడంతో వాహనదారులు నరకయా తన పడుతున్నారు ఇదే రహదారిలో సాయిబాబా టెంపుల్ ముందు ఉన్న గుంతలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ద్విచక్ర వాహనం పై నుండి పడి తీవ్ర గాయాలు అయినాయి, సింగర్ రెడ్డిపాలెం గ్రామంలో గుంతలు తప్పియబోయి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటనలు ఇలా ఎన్నో జరుగుతున్నాయి ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు రహదారి మరమతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

# గుండుగోలనులో విజృంభిస్తున్న జ్వరాలు

# క్షీణించిన పారిశుధ్యం..





**జ్వరం ఈ పేరు వింటేనే ప్రజలు హడలెత్తి పోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. భీమడోలు మండలం వ్యాప్తంగా పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పరిసరాల అపరిశుభ్రత, మురుగు నిల్వతో దోమల వ్యాప్తి, నాణ్యతలేని ఆహారం తీసుకోవడం తదితర కారణాలు, వాతావరణం మార్పులతో జ్వరం పీడితుల సంఖ్య రోజుకి పెరుగుతోంది. డెంగి, సాధారణ జ్వరాలు ప్రజల్ని వణికిస్తున్నాయి.**



ఏలూరు ఆగస్టు 20 (నిజం పత్రిక ప్రతినిధి)

ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో అనేక వీధుల్లో మురుగు కాలువలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఇళ్ల మధ్య మురుగు నిల్వ ఉండి,దోమల వ్యాప్తికి కారణం అవుతున్నాయి. మండల వ్యాప్తంగా ప్రస్తుతం మండల వ్యాప్తంగా జ్వరాలు ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉన్నా, గుండుగొలను గ్రామంలో క్షేత్రస్థాయిలో అవేమీ కానరావడం లేదు. కేసులు నమోదైన పరిసరాలలో కూడా కనీసం మందు పిచికారి చేసిన దాఖలాలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం పారిశుధ్యం, తడి చెత్త పొడి చెత్త వంటి ఘన పదార్థాల నిర్వహణపై మండల స్థాయిలో కూటమి ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు అవగాహన నిర్వహిస్తున్న ప్పటికీ, గుండుగొలను పంచాయతీ కార్యదర్శికి అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు గ్రామస్తుల నుండి వ్యక్తమవుతున్నాయి.

### జ్వర పీడితులే ఎక్కువ

గుండుగొలను, భీమడోలు పీహెచ్సీల పరిధిలో 100 నుండి 150 వరకు ఓపిలు జ్వరం పీడితులవే ఉంటున్నాయి. వారంతా జ్వరం, వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్, దగ్గు జలుబు, శ్వాస సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వస్తున్నారు. అనారోగ్యానికి గురైన చాలామంది ఆసుపత్రుల్లో ప్రవేశం పొంది అక్కడే చికిత్స పొందాలనుకుంటున్నారు. ఆసుపత్రులలో ఉన్న పడకలు చాలని పరిస్థితి. బెడ్లు లేక చెట్ల కింద బల్లలపై పడుకుంటున్నారు. మరి కొంతమంది తప్పక ప్రైవేటు ఆసుపత్రుల బాటపడుతున్నారు. వ్యాధులను ప్రాథమిక స్థాయిలో కట్టడి చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు చెబుతున్నా మూడు వంతుల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు.

గుండుగొలను గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడమే దీనికి కారణంగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్, వారి గ్రామాల్లో పారిశు ద్ధ్యం పట్ల ప్రత్యేక పెద్ద తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తున్న ఇవేమీ గుండుగొలను పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని గుండుగొలను గ్రామ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. మండల స్థాయి అధికారులు కల్పించుకుని గ్రామంలో పరిశుభ్ర వాతావరణం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని గుండుగోలను నివాసితులు కోరుతున్నారు.

### మండలంలో డెంగీ కేసులు ఇలా

ఇప్పటివరకు పొ లసానిపల్లిలో - 1, ఆగడాల లంక లో-1, చెట్టున పాడు లో -1, భీమడోలులో-1, డయేరియా కేసులు వలసానిపల్లి లో-1, నమోదైనట్టు వైద్యులు చెబుతున్నారు. ఇటీవల గుండుగొలను లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

# బదిలీపై వెళ్తున్న సిఐ అశోక్ కుమార్ ఘన సన్మానం

జీ.కే విధి ఆగస్టు 22,అల్లూరి జిల్లా

జి కే వీధి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సేవలందించిన అశోక్ కుమార్ విజయనగరం కు బదిలీ అవ్వడంతో మండలలోని సచివాలయ మహిళ పోలీస్ సిబ్బంది వీడ్కోలు పలుకుతూ సన్మానంనిచ్చారు. మారుమూల గ్రామాలలోని గిరిజనులు పడుతున్న అవస్థలను పై అధికారులు దృష్టికి పెట్టి వారి అవసరాలను తీర్చి,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికతో ఆయన చేసిన సేవలు అద్భుతం.అనేక సమస్యలపై ఆయన విధి నిర్వహణలో ఎన్నో సేవా కార్యక్రమాలు,గిరిజన రైతులకు గంజాయి జోలికి పోకుండా ప్రత్యునత పంటగా అనేక విత్తనాల పంపిణీలో ముఖ్యపాత్ర పోషించి, ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంతో గిరిజన యువతను చెడు వేసినాలనుకు దూరం చేస్తూ వారికి అనేక ఉపాధి కల్పనలో ఆయన చొరవ చూపారు.ప్రతి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు పెట్టి గంజాయి పై ఉక్కు పాదం మోపి గంజాయి రహిత మండలం గా తీర్చిదిద్దిన ఘనత సిఐ అశోక్ కుమార్ గణితేనని మండలానికి ఆయన సేవలు మరువలేనివని పలువురు ఆయనను కొనియాడారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు 2 లక్షల రుణమాఫీ చెయ్యాలి



ఊర్కొండ న్యూస్ 22 నిజం చెపుదాం జడ్చర్ల నియోజకవర్గం ఉరుకొండ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించిన ఊరుకొండ ఎంపీపీ రాధ జంగయ్య. ఉరుకొండ మండల అధ్యక్షుడు వీరారెడ్డి. రాష్ట్ర నాయకుడు గిరి నాయక్. మండల మాజీ ఎంపీటీసీలు. సర్పంచ్లు. వార్డ్ మెంబర్స్. ఇతర మండల నాయంకులతో. అనంతరం రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చెయ్యాలని ఊర్కొండ ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు గిరి నాయక్. మండల అధ్యక్షుడు వీరారెడ్డి మాట్లాడుతూమంత్రులు రుణమాఫీపై తలోమాట లెక్కలు చెబుతున్నారని ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ ఇంకా పూర్తికాలేదని పొంగులేటి అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి మరో రూ.12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని వెల్లడించారు. భట్టి విక్రమార్క ఓ సారి 31వేల కోట్లు అని, బ్యాంకర్ల సమావేశంలో 7,500కోట్లని చెప్పాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల గారు చెప్పారని, ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామన్నారని, తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకుగాను 22 లక్షల మందికే మాఫీ అయ్యిందని, అంటే ఇప్పటివరకు 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని రాష్ట్ర నాయకుడు గిరి నాయక్ అన్నారు. ఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చెయ్యాలని,రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు

# తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22,( నిజం న్యూస్ ) బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు మల్లాపూర్ లో గల తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్, కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా అందని రుణమాఫీ , ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు , అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి, వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి. అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు అని వారు అన్నారు..కార్యక్రమంలో మల్లాపూర్ , మీర్పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ నాయకులు , పార్టీ శ్రేణులు , కార్యకర్తలు , పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఆప్యాయతకు మారుపేరు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య - మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

కల్వకుర్తి కడ్తాల్ ఆగస్ట్ 22 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మల్లయ్య గురువారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. బుధవారం రాత్రి విధులు నిర్వహిస్తున్న మల్లయ్య హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల మండలం నూతనంగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు విధులు నిర్వహించిన మల్లయ్య సేవలు చిరస్మరణీయమని, వెలకట్టలేనివని అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణంలో తీవ్రంగా శ్రమించారని అన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల తో, నాయకుల తో, విద్యార్థుల తో, మండల ప్రజలతో కలివిడిగా ఉంటూ విధులు నిర్వహించేవారని అన్నారు. మల్లయ్య మరణం తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల పరమేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ఇతర నేతలతో కలిసి మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్, గోపాల్, మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచులు సులోచన సాయిలు, హరిచంద్ర నాయక్ ,మండల రైతు అధ్యక్షులు జోగు వీరయ్య, ఉప సర్పంచ్ రామకృష్ణ, పాండు నాయక్, డైరెక్టర్ లాయక్ అలీ, మంగళపల్లి నరసింహ, గూద రాములు, బొప్పిడి గోపాల్, ఎలగమోని యాదయ్య,బిక్యా నాయక్,సిద్ధి, వెంకటేష్,చింతకింది జంగయ్య,కాలే శీను, కంబాలపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధాని వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ధర్నా



**- ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీగా తరలిన కాంగ్రెస్ ధర్నా**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22,( నిజం న్యూస్ )అదానీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపట్టింది. అందులో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి లిపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్పార్క్ వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఇక్కడి నుంచి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలపనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు కూడా అందులో పాల్గొననున్నారు. హిండెన్బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీపై జేపీసీతో విచారణ జరపాలని, సెబీ ఛైర్పర్సన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

# వనపర్తి జిల్లా కేంద్రంలో రైతులతో,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22అనంతరం రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చెయ్యాలని వనపర్తి ఆర్డిఓ గారికి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూమంత్రులు రుణమాఫీపై తలోమాట లెక్కలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ ఇంకా పూర్తికాలేదని పొంగులేటి గారు అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి మరో రూ.12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని వెల్లడించారు. భట్టి విక్రమార్క గారు ఓ సారి 31వేల కోట్లు అని, బ్యాంకర్ల సమావేశంలో 7,500కోట్లని చెప్పాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల గారు చెప్పారని, ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామన్నారని, తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకుగాను 22 లక్షల మందికే మాఫీ అయ్యిందని, అంటే ఇప్పటివరకు 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చెయ్యాలని,రుణమాఫీ తో పాటు6 గ్యారెంటీలు, ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అయ్యేవరకు రైతులు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు.రంజన్ రెడ్డి

# ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ పై నిరంతరం జిహెచ్ఎంసి అధికారుల పర్యవేక్షణ ఉండాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22. ( నిజం న్యూస్)ఇంటింటి చెత్త సేకరణ, ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. గురువారం ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి సర్కిల్ ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ లావణ్య, రామ్కీ సంస్థ, చర్లపల్లి కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వచ్ఛ ఆటో వాలాల తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల సంఖ్యను పెంచాలని ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ మెకానిజంను అన్ని విధాల ఆధునికరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రామ్కీ సంస్థ ప్రతినిధులకు స్పష్టం చేశారు.రామ్కీ సంస్థ వాహనాల పెంపు ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై వారం రోజుల వ్యవధిలో సమూలంగా మార్పులు జరగాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను రాంకీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు కాసం మైపాల్ రెడ్డి, ఎంపల్లి పద్మారెడ్డి, బైరి నవీన్ గౌడ్, కుమారస్వామి, గంప కృష్ణ, ఎస్ ఏ రహీం, సారా అనిల్ ముదిరాజ్, సారా వినోద్, నవీన్, నరసింహ వంశరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**- ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.**
**- 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్.**
**- ఘట్కేసర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ శ్రేణులు, రైతుల ధర్నా.**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22,( నిజం న్యూస్ )గురువారం ఘట్కేసర్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి ఆదేశానుసారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీపై రైతులకు ధోకా చేసిన కాంగ్రెస్ సర్కారుపై ఘట్కేసర్ మున్సిపాలిటీలోని రైతు సహకార సంఘం బ్యాంక్ ఎదురుగా రైతులతో కలిసి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఘట్కేసర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, రైతు సహకార సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి,మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ డొంకెని బిక్షపతి గౌడ్, జావీద్ ఖాన్, వరికల శ్రీనివాస్,కిరణ్ నాయక్, కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి శుభాకాంక్షలు తెలిపిన ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్ట్ 22 ఈ సందర్భంగా సంఘం నాయకులు కలెక్టర్ గారిని కలిసి జిల్లాలోని నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని మరియు మా సంఘం గత పది సంవత్సరాల నుండి వివిధ జిల్లాల్లో నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతున్నది కాబట్టి రాబోయే రోజుల్లో వనపర్తి లో కూడా 100 కంపెనీలతో మెగా ఉచిత జాబ్ మేళా పెట్టే విధంగా సహకరించాలని కోరడం జరిగింది .దీనిని పురస్కరించుకొని కలెక్టర్ గారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉచిత జాబ్ మేళాలు నిర్వహించడం అభినందనీయ మని తప్పకుండా జిల్లాలో ఉన్నటు వంటి ప్రైవేటు ఉద్యోగులకు అండగా ఉంటాం మరియు నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో డప్పు స్వామి గద్వాల సురేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు లేని రైతు రుణమాఫీని అమలు చేయాలి

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారమాన్ అయ్యన్న**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 22 (నిజం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారమాన్ అయ్యన్న డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో రైతు రుణమాఫీ పై నిరసన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల 6 హామీలలో ప్రధానమైనది రెండు లక్షల రైతు రుణమాఫీనే అని అది కూడా రైతులకు ఆంక్షలు విధించి ఖాతాలో అరకొరగా నిధులు జమ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర మొత్తం మీద 40 శాతం మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని.. ఇంకా 28 లక్షల మంది రైతులకు రుణమాఫీ అవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ రైతు రుణమాఫీ పథకం అర్హులకు అందక ఆందోళన చెందుతుంట్టే.. కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రం సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇకనైనా రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఆంక్షలు లేని రుణమాఫీనీ అమలు చేయాలని పేర్కొన్నారు. రుణమాఫీని అమలు చేయాలి

# మిరాకిల్ కార్ వాషింగ్ సెంటర్ ను ప్రారంభించిన పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22,( నిజం న్యూస్ ) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతపూర్ లో సాయి ఐశ్వర్య కాలనిలో మిరాకిల్ కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి యాజమాని శ్రీకాంత్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిచిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.వాషింగ్ సెంటర్ వారికి శుభాకాంక్షలు తెలిపి, అందరికి అందుబాటులో ఉండే ధరలతో మంచి నాణ్యమైన సేవలను అందించాలని వారి వ్యాపారం వృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కే విజయ్, ప్రసాద్ బంధువులు,స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 353వ ఆరాధన ఉత్సవాలు లో ఏంపిర్



హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 353 వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో నామ్ రాజ్ రెడ్డి ,వలపు శ్రీకాంత్ యాదవ్ ,రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఏం.న్ .రమేష్ గారు, విచరణకర్త బండి వినయ్ గారు ,ఏం.రమేష్ గారు,ఉపేందర్ రెడ్డి గారు ,గురు రాజా గారు ,విజయ్ విట్టల గారు ,శ్రీనివాస్ దేశాయ్ గారు ,అనుమేష్ కులకర్ణి గారు ,కేశవ్ గారు ,బార్తెన్ గారు ,సందీప్ ,ఆకారపు అరుణ్ ,భాస్కర్ గంగపుత్ర ,షాగా శ్రీధర్ ,గరిక సుధాకర్ ,రఘు ,సతీష్ గౌడ్ ,సచిన్ ,అశోక్ ,భాస్కర్ ,ముత్యాల బాబు ,పాల్గొన్నారు

# డెంగ్యూ వ్యాధి గురైన వారి ఇండ్లకు వైద్య సిబ్బంది పిచికారి



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 22 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11 వార్డులో డెంగ్యూ వ్యాధి గురైన వారి ఇండ్లకు మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో గురువారం పిచికారి చేయించారు. ప్రస్తుత వర్షాకాలంలో వాటిల్లు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని.. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు అందించారు. దగ్గు జలుబు వంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ గోరువెచ్చల నీటి తోపాటు వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ , ఆశ వర్కర్లు , వైద్య సిబ్బంది , వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**- సోయిలేని ప్రతిపక్షం నేడు రైతుల విషయంలో దొంగ జపం**
**- సాంకేతిక లోపాలు సరి చేసేందుకు ప్రభుత్వం చర్యలు**
**- జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్.జే బోయోజ్**




దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 22 (నిజం న్యూస్)బీ ఎన్నికల హామీలను భాగంగా రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ పూర్తి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్.జే బోయోజ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో అప్పులు మిగిల్చిందని.. ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మీకు లేదని అన్నారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు రూ.2 లక్షల్లోపు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించిన ప్రకారం అర్హులందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలో కనివిని ఎరగని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తే జీర్ణించుకొని ప్రతిపక్షాల నాయకులు పదేండ్లు రైతుల గురించి పట్టించుకోకుండా నేడు పచ్చి అబద్ధాలతో ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో నేడు అధికారం పోయిందని ప్రతిపక్ష నేతలు సోయి లేకుండా ఇవాళ ధర్నాలతో రైతుల పేరు చెప్పి దొంగ జపం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. గతంలో ప్రభుత్వం ఎన్నికల ముందు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పుకుంటూ రైతులకు నిరాశ మిగిల్చి.. బూటకపు మాటలతో పబ్బం గడిపేందుకు చూసిందన్నారు. రాష్ట్రంలో విలువైన భూములను తాకట్టుపెట్టిన రైతులకు చేసిన రుణమాఫీ వడ్డీలకు సరిపోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటుందని బ్యాంకుల తప్పిదాలు, సంకేతిక కారణాలవలనే రుణమాఫీలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అర్హులందరికీ రుణమాఫీ అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అర్హులైన రైతులు ఆందోళన చదవద్దని భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు దరఖాస్తుల తెలియజేయాలని వాటిని అధికారులు నిర్ధారించి ఆయా ఖాతాలకు రుణమాఫీ డబ్బులు చెల్లిస్తారని తెలియజేశారు. అప్పులు చేసి పంట నష్టపోయిన రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు ఇప్పటికే సుమారు రూ. 18 వేల కోట్ల మాపితో 22 లక్షల రైతు కుటుంబాలు అప్పుల ఊబి నుంచి బయట వేసిందన్నారు. కానీ ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తుందని.. రైతులు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని.. ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జెసిపి రాములు, జే.యం మిషేక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి రవీందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షులు ముస్తఫా, ముంత సాయిలు యాదవ్, రమేష్, సాయి కుమార్ యాదవ్, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ



రామగుండం ఆగస్టు 22, నిజం న్యూస్. ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి అన్నారు. రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధి పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్థులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసు లతో పాటు ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు చేసిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల పురోగతిపై ఆడిగి తెలుసుకున్నారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని సూచించారు. శాస్త్రీయ పరిశోధన ద్వారా కేసులను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, విచారణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి,సిసి అర్బీ ఇన్స్పెక్టర్ స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,పెద్దపెల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## రామగుండం నగరాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దడానికి కార్యాచరణ

రామగుండం ఆగస్టు 22, నిజం న్యూస్. రామగుండం నగరాన్ని మోడల్ సిటీ గా తీర్చిదిద్దడానికి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఐ టి, పరిశ్రమల శాఖా మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు . టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 29. 5 కోట్లతో లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్,మేదరి బస్తీ ,ఉల్లి గడ్డల బజార్ తదితర ప్రాంతాల్లో రోడ్లు, భూ గర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ,వీధి దీపాలు ఏర్పాటు చేసే అభివృద్ధి పనులకు బుధవారం గోదావరి ఖని కళ్యాణ్ నగర చౌరస్తాలో ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధి,కనీస వసతుల కల్పన, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా స్థానిక ఎం ఎల్ ఎ.ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్య వ్యాపార కూడలి లక్ష్మీ నగర్ వ్యాపారస్థులకు భద్రత, భరోసా కల్పించడంలో సహకరిస్తున్నామని అన్నారు.ఇంజనీర్లు, కా%శీ%ట్రాక్టర్లు అభివృద్ధి పనులను ఆషామాషీగా తీసుకోకుండా ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలగని రీతిలో నిర్వహించాలని అన్నారు.గజిబిజీ గా ఉన్న విద్యుత్ తీగలను క్రమబద్ధీకరి%శీ%చాలని అన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థ లక్ష్మీ నగర్ లో ఏర్పాటు చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంలో భాగంగా సింగపూర్ కు చెందిన ఒక ప్రవేటు సంస్థ సహకారంతో స్థానికంగా రూరల్ టెక్నాలజీ సెంటర్ నెలకొల్పనున్నామని వెల్లడించారు. రామగుండంలోని పాత 63 మెగా వాట్ల పవర్ ప్లాంట్ స్థానంలో కొత్తగా 800 మెగా వాట్ల సామర్థ్యంతో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు.రామగుండం నగరానికి కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా మంజూరు చేయించేందుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కృషి చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ.. స్థానిక ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ ప్రభుత్వ పెద్దలతో ప్రేమతో పోరాడి అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయించుకుంటున్నారని అన్నారు. రామగుండం అభివృద్ధి





బాట పట్టిందని త్వరలో నగర ముఖచిత్రం మారిపోనుందని అన్నారు.చేపట్టిన పనులు అధికారులు వేగంగా పూర్తి చేస్తే తాము మరిన్ని నిధులు తీసుకువస్తామని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు లక్ష్మీ నగర్ అభివృద్ధికి పోరాటం చేశామని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు చేపడతామని హామీ ఇచ్చామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 100 కోట్లు మంజూరు కాగా సుమారు 36 కోట్లు నాలుగు డివిజన్ లలో విస్తరించి ఉన్న ముఖ్య వ్యాపార కూడలి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్,మేదరి బస్తీ,ఉల్లి గడ్డల బజార్ అభివృద్ధికే ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.రామగుండం నగర అభివృద్ధికి ఎల్ల వేళలా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాను స్మార్ట్ జిల్లా గా తీర్చి దిద్దడానికి మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే క్రమంలో రూ 2.5 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు,800 మెగా వాట్ల పవర్ ప్లాంట్, రూపాయలు, 100 కోట్లతో.. సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్, క్రీడా మైదానాలు,శ్మశాన వాటికల అభివృద్ధి తదితర పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు.అంతర్గా%శీ%, పాల కుర్తిలలో ప్రతిపాదించిన అన్ని పనులు పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మినిమమ్ వేజ్ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, బాల రాజ్ కుమార్,గణముక్కుల మహాలక్ష్మి తిరుపతి, పొన్నం విద్యా లక్ష్మణ్, దుబాసీ లలితా, మల్లేష్ ,ధరణి, స్వరూప జలపతి,మహంకాళి స్వామి,బొంతల రాజేష్ ,అడ్డాల స్వరూపా రామస్వామి, ముస్తఫా,నాయకులు పాతపెల్లి ఎల్లయ్యా, సలీం,పెద్దెల్లి ప్రకాష్ , నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు,ఇ ఇ రామన్,డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పి.యస్.గా పదోన్నతి పొందిన సందర్భంగా.. డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల డిసిపి



రామగుండం ఆగస్టు 22, నిజం న్యూస్. 2009 డిఎస్పి గా నియమితులైన మంచిర్యాల డిసిపికి కన్ఫామ్డ్ ఐపీఎస్ అధికారిగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దానిలో భాగంగా ఐపిఎస్ గా పదోన్నతి పొందిన మంచిర్యాల డిసిపి ఈరోజు, డిజిపి జితేందర్ రెడ్డి ఐపీఎస్ ని ఐపిఎస్ హెూదా లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## కొద్దికాలంలోనే దొంగతనం కేసును చేదించిన గోదావరిఖని రెండవ పట్టణ పోలీసులు

రామగుండం ఆగస్టు 22, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో బుధవారం రోజున,8వ కాలనీ గల పోతన కాలనీలో పోతన విగ్రహం వద్ద తన సమాచారం మేరకు వాహనాల తనిఖీ ఎస్సై వెంకటేష్ మరియు సిబ్బంది యుక్తంగా చేయుచుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై అనుమనాస్పద స్థితిలో వస్తుండగా పోలీసు వారిని చూసి, అతను పారిపోయే ప్రయత్నం చేయగా వెంటనే ఎస్ఐ మరియు సిబ్బంది కొద్ది దూరంలో వెంబడించి అట్టి వ్యక్తిని పట్టుకొని అట్టి మోటార్ సైకిల్ కాగితాలు అడగగా అతను సరియగు సమాధానం చెప్పకపోవడంతో వెంటనే అతన్నివి చారించగా.. అతను తన యొక్క పేరు దురిశెట్టి స్వామి నిరంజన్,తండ్రి శంకర్ 35 సంవత్సరంలు, పెరిక కులము,వృత్తి కూలీ,కార్లు మార్బ్ కాలనీ భూపాలపల్లి అని తెలిపి తను 2012లో డిగ్రీ పూర్తి చేసి జంసాలకు అలవాటు పడి డబ్బులు లేకపోవడంతో అప్పటినుండి దొంగతనాలు చేయుచు.. పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు.అట్టి వ్యక్తిపై 14 కేసులు కూడా కలవు.ఒక కేసులో భద్రాచలం పోలీస్ వారు అరెస్టు చేసి భద్రాచలం సబ్ జైలుకు పంపగా భద్రాచలం సబ్ జైలు నందు ఉన్నప్పుడు రవీందర్ అన్నతో ..పరిచయం కాగా అతను తన యొక్క భార్య 9 నెలల గర్భవతి అని తనని బెయిల్ మీద బయటకు తీసుకురావాలని చెప్పగా తన యొక్క మిత్రుడిని ఎలాగైనా బయటకు తీసుకురావాలని నిర్ణయించుకొని అందుకు డబ్బులు ఖర్చు అవుతాయని దాంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకొని




భద్రాచలం నుండి గోదావరిఖనికి తేదీ 9 రోజున రాత్రి వచ్చి, మిలీనియం క్వార్టర్స్ లో.. రాత్రి తాళం వేసి ఉన్న ఇంటిని పగలగొట్టి అందులో రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, రెండు తులాల వెండి దొంగతనం చేసి,కింద ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ తీసుకొని, మోటార్ సైకిల్ పై కొత్తగూడెం వెళుచుండగా .. వరంగల్ శివారుకు వెళ్లేసరికి అట్టి మోటార్ సైకిల్ లో పెట్రోల్ అయిపోవడంతో హీరో హెూండా ప్యాషన్ ప్రో ను అక్కడే వదిలేసి, బస్సులో భద్రాచలంలో కొత్తగూడెం ఫైనాన్స్ ఆఫీసులో.. కుదవపెట్టి ఆ డబ్బులతో లాయర్లుతో మాట్లాడి, రవీందర్ కు బెయిల్ వచ్చేలా చూసినారు. అనంతరం డబ్బులు అయిపోవడంతో మరల దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, 14 వ తారీకు రోజున మంచిర్యాలకు వచ్చి, మంచిర్యాల నుండి గోదావరిఖని 8వ కాలనీలో గల పోతన కాలనీకి వచ్చి, పోతన కాలనీలోని సింగరేణి ఉద్యోగులు నివసించే క్వార్టర్ లు రెక్కీ చేసినాడు.చాలా క్వార్టర్లు తాళం వేసి ఉండడంతో రాత్రి 12 గంటల ప్రాంతంలో క్వార్టర్ యొక్క తాళం పగలగొట్టి ఒక ఇంటిలో 5,500 మరియు మరొక ఇంటిలో ఫాస్ట్ ట్రాక్ వాచ్,బ్లు టూత్ హెడ్ సెట్, 8 తులాల వెండి దొంగతనం చేసి, బయటకు వచ్చి కింద పార్కింగ్ చేసిన హీరో హెూండా ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ ను తీసుకొని అట్టి మోటార్ సైకిల్ మీద కొత్తగూడెం వెళ్ళుచు చంద్రుగొండ వద్ద మోటార్ సైకిల్ పాడవడంతో మోటర్ సైకిల్ అక్కడే పడేవేసి, కొత్తగూడెం వెళ్లి తన వద్ద గల డబ్బులు లో 2,500 ఖర్చు చేసుకొని మిగతా డబ్బులు 2,700 తన దగ్గర ఉంచుకొని మరల దొంగతనం చేద్దామని మోటార్ సైకిల్ మీద పోతన కాలనీకి రాగా పోలీసు వారు పట్టుకున్నారు. ఇట్టి కేసును సాంకేతిక పరిజ్ఞానంతో అతి తక్కువ కాలంలో చేదించిన రెండవ పట్టణ ఎస్సై ఎస్ వెంకటేశ్, కానిస్టేబుల్స్ రమేష్ భార్గవ్, ప్రవీణ్ మరియు వెంకటేశ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్

### - మరిపెడ లో ఘనంగా వర్ధంతి వేడుకలు



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 22 నిజం న్యూస్ అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్ అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) .రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గందశిరి రవి,మండల అధ్యక్షుడు సత్తార్ పాషాలు అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో షోయబుల్లాఖాన్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షోబుల్లాఖాన్ బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడు,నిర్భయ జర్నలిస్ట్,మత దూరహంకారానికి వ్యతిరేకి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరవీరుడు జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. పెత్తనానికి వ్యతిరేకంగా నైజాం రజాకార్ల భూస్వాములకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ షోయబ్ అక్షరమే ఆయుధంగా ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఎన్నో బెదిరింపులు వచ్చినప్పటికీ భయపడకుండా ప్రజా చైతన్యం కోసం, హైదరాబాద్ విముక్తి కోసం అలుపెరుగని పోరు కొనసాగించారు. ప్రజాస్వామ్య కాంక్షతో పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల కోసం జర్నలిజం లోకి వచ్చి కలంతో అప్పటి పాలకులను ఉక్కిరిబిక్కిరి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ముద్దుబిడ్డ షోయబుల్లాఖాన్ నేటి తరాలకు తెలియజేసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గాడిపల్లి శ్రీశైలం,జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా,యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, జర్నలిస్టులు శ్రీనివాస్,వేణు,గోవర్ధన్,నాగేందర్,నాగరాజు,ఉపెందర్,సంజీవ్,శ్రీను,నాగరాజు,శ్రీకువ ార్,వెంకటేశ్వర్లు,సతీష్,శ్రీశైలం,రవి,ప్రవీణ్,చారి, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షను నిర్వహించాలి

### జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్

చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 22(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలం లోని పలు పాఠశాలలను జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈరోజు చెన్నారావుపేట హైస్కూల్, ప్రాధమిక పాఠశాల చెన్నారావుపేట,కేజీబీవీ పాఠశాల మరియు ప్రాధమిక పాఠశాల ఖాదర్ పేట పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో పాఠశాలలో ఉపాధ్యాయుల,విద్యార్థుల రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షను తప్పకుండా నిర్వహించి వారి అభ్యసన సామర్ధ్యం లను పరిశీలించాలి. నవంబర్ లో ఎన్. సి.ఈ. ఆర్.టి.వారు నిర్వహించబోయే న్యాస్ పరీక్షకు 3వ,6వ ,9వ తరగతి విద్యార్థులను పరీక్షకు సంసిద్ధం చేయాలని తెలిపారు. అలాగే న్యాస్ పరీక్ష మాక్ టెస్ట్ ను మన రాష్ట్రంలో ఆగస్ట్ 31,సెప్టెంబర్30 మరియు నవంబర్ 8 న మూడు విడతల్లో నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యార్థులను న్యాస్ పరీక్షకు సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులుకు తెలిపారు. విద్యార్థులు అందరికి చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పరిసరాలను,వంటగది ని క్షుణ్ణంగా పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులు కు వడ్డించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో లెర్నింగ్ ఔట్ కమ్స్ పోస్టర్స్ ను తరగతి గదిలలో అందుబాటులో ఉంచాలి.ఎఫ్.ఎల్.ఎన్,



ఎల్.ఐ. పి.ప్రోగ్రాం లను సక్సెస్ చేయాలనీ తెలిపారు. జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ గారు కెజిబివి పాఠశాల విద్యార్థులు కు ఆత్మ విశ్వాసం ను పెంపొందించి లక్ష్యం దిశగా నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ [illegible] మనుపాటిపాపమ్మ,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జ్యోతి,ఇంద్రసేనరెడ్డి,కిషోర్, రజిని,అనుపమ,శ్రీనివాస రెడ్డి,సూరయ్య,వెంకటేశ్వర్లు,దేవిక, తేజస్విని మరియు సిఆర్పీ సంపత్,ఆఫీస్ సిబ్బంది క్రాంతి,రాజశేఖర్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల కేంద్రంలో బి ఆర్ స్ ధర్నా





చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 22(నిజం న్యూస్ )మాజీ జడ్పిటిసి పత్తి నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయక పోవడం తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడం పై చెన్నారావుపేట మండల కేంద్రంలో భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పత్తి నాయక్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతులకు రుణమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతూ రాష్ట్రంలో సగం మందికి కూడా అమలు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు. ముఖ్యమంత్రి మాట, మంత్రుల మాట పూటకో మాట లెక్క ఉందని అన్నారు. ఆగస్టు నెల పూర్తవుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలంలో రైతులుకు రుణమాఫీకి అర్హులుగా ఉంటే దీనిలో సగం మందికి కూడా రుణమాఫీ అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో మాఫీ చేయలేని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున రైతులకు అండగా నిలబడతము అన్నారు ఈ ధర్నా లో మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ రఫీ సర్పంచులు.కుమారస్వామి జయ జనార్ధన్ పార్టీ సీనియర్ నాయకులు యాకయ్య వెంకటేశ్వర్లు.కందిక విజయ్ సాదు నర్సింగరావు సాంబయ్య బోడ మురళి నాయక్. మూడు రమేష్సుదర్శన్ దేవ్ సింగ్.జంగిలీ కిరణ్ నవీన్ సుదర్శన్ సతీష్, సాగర్ రాజేందర్ రాజు పసునూరి నవీన్ రాజకుమార్ మంజు దంజి బాబురావు యాకూబ్ ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది..

## సేవాలాల్ సేన సోషల్ మీడియా ఇన్చార్జిగా ధరవత్తు వెంకన్న



గార్ల, ఆగస్టు 23, నిజం న్యూస్:- గార్ల మండలం సేవాలాల్ సేన కమిటీ తరఫున సోషల్ మీడియా అధ్యక్షుడిగా, ఇన్చార్జిగా, సోషల్ మీడియాలో అనుభవం గల గిరిజన యువకుడు, ధరావత్ వెంకన్న ముత్తి తండా గ్రామం గార్ల మండలం, చెందిన వ్యక్తిని నియమించినట్లు మండల సేన అధ్యక్షులు సాయికుమార్ తెలిపారు. దారావత్ ఎంకన్న మాట్లాడుతూ నాపై సేవాలాల్ సంఘం బాధ్యతగా ఇచ్చిన పదవిని నాకు కర్తవ్యంతో సంఘానికి పనిచేస్తానని మరియు సమస్యలపై పోరాడుతానని నా వంతుగా తెలిపారు.

## ట్రైనీ డాక్టర్ మృతికి సంతాపంగా ర్యాలీ

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 22: హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్ మృతికి సంతాపంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు కుమార్ మాట్లాడుతూ.. హత్యాచారం చేసిన వారిని బహిరంగంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరవృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. అలాగే మహిళల రక్షణకు ప్రత్యేకంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలి, అలాంటప్పుడే ఇటువంటి దారుణాలు జరగాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, గణేష్, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని అన్ని హాస్టల్లో నీ విద్యార్థినీ, విద్యార్థులకు విష జ్వరాలు ప్రజల కుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22, (నిజం న్యూస్) కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి, విషజ్వరాలు, సానిటేషన్, వసతి గృహాలలో పరిశుభ్రత నిర్వహణ, తదితర అంశాలపై గురువారం మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ మండల స్థాయిలో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్స్, ఎంపీఓలు, సంబంధిత సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ, జిల్లాలో నాలుగు మున్సిపల్ పరిధి, గ్రామస్థాయిలలో విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఉద్యోగులు సమన్వయంతో కలిసి పని చేయాలని, ఆదేశించారు, జిల్లాలోని ఎస్సీ, ఎస్టి, బిసి,ట్రైబల్ వెల్ఫేర్, మైనారి , కస్తూరిబా, మోడల్ స్కూల్స్, అన్ని వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి (15) రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించి విష జ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని, డైనింగ్ హాల్, మరుగుదొడ్ల క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ ఉండాలని, మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేయాలని సూచించారు, గ్రామస్థాయిలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రతి ఒక్కరి నీ చైతన్య పరచాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని అవగాహన కల్పించాలన్నారు,విష జ్వరాలు,సీజనల్ వ్యాధులపై సమాచారం కోసం ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.కంట్రోల్ యూనిట్96766 21992 ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు, వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడాలని సూచించారు,అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు , వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు షెడ్యూలు ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా మండల ప్రత్యేక అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహించాలని, అట్టి నివేదికను సమర్పించాలని ఆదేశించారు,ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్, డిఇఓ రామారావు, సిపిఓ సుబ్బారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, బి.సి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, మండలాల నుండి మున్సిపల్ కమిషనర్లు, వసతి గృహాల ప్రిన్సిపాల్స్, ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఎంపీ వోలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంక్షలు లేని సంపూర్ణ రుణమాఫీ చేయాలి



**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22, (నిజం న్యూస్)ఎటువంటి ఆంక్షలు లేకుండా సంపూర్ణ ఋణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద టిఆర్ఎస్ శ్రేణులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న,మహబూబాబాద్ మాజీ ఎంపీ, భారాస జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత ,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,జిల్లా భారాస నాయకులు, వార్డు కౌన్సిలర్లు, రైతులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# కలకత్తా అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కో - కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండల కేంద్రంలో మౌమిత ఆత్మ కు శాంతి చేకూరాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.కలకత్తాలో వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమీత పై అత్యాచారం చేసి చంపిన, నిందితులను కామాంధులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, అత్యాచారం సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు స్పందించకుండా నిందితుడిని కఠినంగా శిక్షించకుండా కాలయాపన చేయడం విడ్డూరం అని తెలిపారు. మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ధ్వజమెత్తారు.దేశంలో ఉన్న మహిళలకు,విద్యార్థినీలకు రక్షణ కల్పించడంలో కేంద్రములో ఉన్న బిజెపి పశ్చిమబెంగాల్ లోని టీఎంసీ ప్రభుత్వాలు విఫలమైయాయని దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది, రక్షణ కల్పించడంలో పాలకులు అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పసిపిల్లలు మొదలుకొని వృద్ధ మహిళల వరకు వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలు, హత్యలు ఈ దేశంలో ఆగడం లేదని తోటి స్త్రీని గౌరవించే పరిస్థితి సమాజంలో లేదు కాబట్టి స్త్రీలపై జరుగుతున్న హత్యాచారాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అత్యాచార నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్భయ లాంటి అనేక చట్టాలు వచ్చిన అవి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. ఈ దేశంలో అనేక రంగాలలో మహిళలు ముందుకు దూసుకుపోతున్నారు కానీ, పాలకులు మాత్రం మహిళలను చిన్నచూపు చూస్తున్నారని పురుషులతో సమానంగా మహిళలను గౌరవించాలని, విద్యార్థినీలపై జరుగుతున్న అఘాయిత్యాలని ఆపడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు తప్పవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ గార్ల మండల నాయకులుసుమన్,వీరన్న ,అన్వేష్,తరుణ్,అనితా విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా



తంగళ్లపల్లి, ఆగస్ట్ 22,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారము రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల మానేరు బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించినారు.

# లక్ష్మీపురం తండాలో మెడికల్ క్యాంప్...

**- జ్వరం ఒళ్ళు నొప్పులు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలి.**

**- రక్త పరీక్షలు చేయించుకోవాలి. నిల్వ నీటి గుంటలలో బిటిమోపాస్ మందు ను స్ప్రే చేయాలి.**

**- ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలపై అవగాహన కల్పించి దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలి.**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్ట్ 22,(నిజం న్యూస్)రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశం మేరకు గురువారం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని లక్ష్మీపురం తండా లో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి మెడికల్ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ సందర్శించి మాట్లాడుతూ, కంబాల పల్లి వైద్యాధికారికి మరొక రెండు రోజులు లక్ష్మీపురం తండాలో క్యాంపును పొడిగించాలని ఆదేశాలు జారీ చేస్తూ లక్ష్మీపురం తండాలోని ప్రతి ఇంటిని సర్వే చేయాల్సిందిగా ఆశాలకు, సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రజలు తమ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎవరికైనా జ్వరములు కానీ, ఒళ్ళు నొప్పులు గాని ఉన్నట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కానీ లేదా స్థానిక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు చూపించుకోవాలని ప్రతి ఒక్క జ్వరం కేసుకు రక్త పరీక్షను చేసి వాటి యొక్క వివరాలను నమోదు చేయాలని ఒకవేళ డెంగ్యూగాఅనుమానించినట్లయితే రక్త పరీక్ష శాంపిల్స్ ను మహబూబాబాద్ లోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కు పంపించి ఫలితాలను విశ్లేషించి ఒకవేళ డెంగ్యూ గా నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులకు పూర్తి చికిత్స అందించాలని పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రతి శుక్రవారం, మంగళవారము డ్రై డే, కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములుగా చేస్తూ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మీపురం తండా లోని అన్ని వాడలు తిరిగి పరిశీలించి నీళ్లు నిలువ ఉన్న ప్రాంతాలు, పెంటకుప్పల ప్రాంతాలను వెంటనే పూడ్చి వేయాలని గ్రామ కార్యదర్శి కి సూచనలు చేశారు. లక్ష్మీపురం తండాలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు 53 మంది హాజరైనారని అందులో జ్వరం పీడితులుగా ఐదుగురు వ్యక్తులను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేయగా మలేరియా నెగెటివ్గానిర్ధారించబడినవని అంతేకాకుండా ఒళ్ళు నొప్పులతో 23 మంది మరియు దగ్గు జలుబుతో 7 గురు వ్యక్తులు హాజరు కాగా వారందరికీ లక్షణాలను అనుసరించి చికిత్స ను ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా నిల్వ నీటి గుంటలలో టీమోపాస్ మందును స్ప్రే చేపించి, లక్ష్మీపురం తండాలోని స్థానిక నాయకులను కలిసి తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, వారు తమ గ్రామంలోని ప్రజలకు కూడా పరిసరాల పరిశుభ్రత పైన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల పైన అవగాహన కల్పించి దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలనువివరించారన్నారు.ఈ కార్యక్రమంలో కంబాల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మౌనిక జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలిశెట్టి రామకృష్ణ, ఎంపిహెచ్ఈఓ నరేష్, సూపర్ వైసర్ సక్రి, స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి సంజన, గ్రామ కార్యదర్శి శృతి ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేట వెంకటేశ్వర స్వామి నిధులను, బయటపెట్టాలి



గార్ల, ఆగస్టు 22, నిజం న్యూస్:- గురువారం నాడు గార్ల శివారు మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం లో విలేకరుల సమావేశంలో బంజారా యువజన సేవ సంఘం రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ భూక్యా హరినాయక్ మాట్లాడుతూ దాతలు విరాళాలను సుమారుగా 2 కోట్ల రూపాయలు ఎండోమెంట్ ఎకౌంట్ లో వేసి వాడకుండా ప్రయివేట్ వ్యక్తుల చేతుల మీదుగా ఖర్చులు చేస్తూ గుడికి వచ్చే ఇచ్చే భక్తుల విరాళాలను దుర్వినియోగం చేస్తున్నారని, జాస్తను ఎండోమెంట్లో వేసినప్పటినుండి ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. గుడికి భక్తులు విరాళాలు ఇస్తే, మరియు వేలం పాట ద్వారా వచ్చే నిధులను విధులను వాటిని కనీసం ప్రజలకు తెలియకుండా గుర్తుచప్పుడు కాకుండా, కమిటీతో పాటు దళారులు మింగేస్తున్నారని హరినాయక్ వాపోయారు. ఎవరైనా ప్రశ్నించిన వారిపై అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరి నాయక్ అన్నారు. ఎండోమెంట్ సంబంధిత అధికారులు సరిగ్గా పట్టించుకోకపోవడం కమిటీలోని కొంతమంది దళారులు, పెత్తనాలు చేస్తూ, దేవుడు దర్శనానికి వచ్చే భక్తులకు సరైన సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు, పడుతున్నారని ఇక్కడ భక్తుల సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కాక అయోమయంలో ఉండిపోతున్నారని, విలేకరుల సమావేశంలో పాల్గొన్న యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వజస్తంభం నిర్వహణకు కనీసం స్థానిక ఎం ఎల్ ఏ కి సమాచారం ఇవ్వడం లేదని, ఏనాడు కూడా కమిటీ, మరియు బాధ్యులు ప్రోటోకాల్ పాటించరని హరి నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్ ఏ ని ఆహ్వానించకపోవడం వల్ల అభివృద్ధి కి ఆటంకం ఏర్పడుతున్నారు. నిధుల, విధుల, పట్ల నిర్లక్ష్యం చేస్తూ వ్యవహరిస్తున్న వేట వెంకటేశ్వర స్వామి సంబంధిత అధికారులపై, మరియు దళారులపై చర్యలు తీసుకువాలని, ఈ విషయాలపై సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తామని, త్వరలో బంజారా యువజన సేవా సంఘం తరపున దేవాదాయ శాఖ కమిషనర్ కి కలిసి పూర్తి వివరాలు తెలియపరుస్తామని, హరి నాయక్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో బానోత్ మల్లిబాబు, భూక్యా అశోక్, భూక్యా ఎర్ర భద్రు, భూక్య రామ్ సింగ్, మూడు శ్రీను, భూక్యా శ్రీను, గోపి, బిక్కు, అజ్మీర గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

**- రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేల పట్ల కఠినంగా వ్యవహరించాలి:**

**- నిబంధనలకు విరుద్ధంగా డిజేలు ఉపయోగించినట్లైతే కేసులు నమోదు చేసి డిజేలు సీజ్ చేయాలి:**

**- డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై, నిబంధనలకు విరుద్ధంగా సైరెన్ ఉపయోగించే వాహనాలపై దృష్టి సారించాలి:**






- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్:రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 22, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లాలో నమోదు అవుతున్నా కేసులలో అధికారులు పకడ్బంధీగా పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడే విధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. గురువారం జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టులలో నిందుతులకు శిక్షలు పడే విధంగా చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలని అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. జిల్లాలో హిస్టరీ, రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి, వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలని, నేర నియంత్రణలో విలేజ్ పోలీస్ అధికారి కీలక పాత్ర అని జిల్లాలో గ్రామ స్థాయిలో విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోలని తద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ సులబతరం అవుతుందని, నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, పట్టణ కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండ ఫ్లెక్సీస్ ఏర్పటు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పండగలు, వివిధ జాతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా డిజే ఉపయోగించినట్లైతే కేసులు నమోదు చేసి డిజేలు సీజ్ చేయాలని ఆదేశించారు. వివిధ కారణాలతో రోడ్ల మీదకు వచ్చి రాస్తా రొక, దార్నాల పేరుతో ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, గుడుంబా, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ లపై ఉక్కుపాదం మోపాలని, ప్రతి పోలీస్ స్టేషన్ లో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై, నిబంధనలకు విరుద్ధంగా సైరెన్ ఉపయోగించే వాహనాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, తధితరులు పాల్గొన్నారు.

# షోయబుల్లాఖాన్‌కు టీయూడబ్ల్యూజే నివాళి



గూడూరు ప్రతినిధి ఆగస్టు 22 నిజం చెబుతాం గూడూరు, ఆగస్టు 22 : తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు షోయబుల్లాఖాన్ 76వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్( ఐజేయు)గూడూరు మండల కమిటీ గురు వారం ఘనంగా నివాళి అర్పించింది. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెకచేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణలు కొనియాడారు. నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గుర్తుచేసుకుంటూనే ఉంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య , మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్, కోశాధికారి కుందూరు కరుణాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కన్న వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి ఈసం సురేష్ ,బానోత్ నరసింహ, గంధసిరి రవీందర్, భీమగాని యాదగిరి, పానుగంటి అజయ్ కుమార్ ,దేసు సురేష్ , నరసింహ ,శ్రీధర్ శర్మ, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

# ఘనంగా కోత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు



తంగళ్లపల్లి, ఆగస్ట్ 22, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామ రెడ్డి సంఘం భవనంలో కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 155వ జన్మదిన వేడుకలు రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా రెడ్డి సంఘ ప్రచార కార్యదర్శి ఎడమల హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి, ఫ్రెండ్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎడమల శ్రీధర్ రెడ్డి, తంగళ్ళపల్లి గ్రామ రెడ్డి సంఘ ప్రధాన కార్యదర్శి సందిరి సంజీవ రెడ్డి, సహాయ కార్యదర్శి ఆసాని బాల్ లింగారెడ్డి, కోశాధికారి దోర్నాల జయరామ్ రెడ్డి, ఎడమల ప్రతాప రెడ్డి, ఆసాని భాస్కర్ రెడ్డి, దోర్నాల చొక్కా రెడ్డి, సందిరి వెంకట్ రెడ్డి, ఎడమల ప్రతాప రెడ్డి, కడారి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేస్తున్న వాత్సల్య ఫౌండేషన్ యువకులు




రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 22, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ హాస్పిటల్లో ప్రెగ్నెన్సీ మహిళకు బ్లడ్ అవసరమని డాక్టర్ చెప్పగా, వారి కుటుంబ సభ్యులు మన వాత్సల్య ఫౌండేషన్ను సంప్రదించారు. భరత్ (పెద్దూరు)ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం వాత్సల్య ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అని భావించి, వెంటనే తనే నేరుగా సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ కి వెళ్లి ఓ పాజిటివ్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాత భరత్ మాట్లాడుతూ, ప్రెగ్నెన్సీ మహిళలకు రక్తదానం చేయడం నాకెంతో సంతోష మని, నా బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి ఒక్కరూ కూడ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మన బాధ్యతని భావించి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆశిస్తూ, అలాగే పేషెంట్ బంధు మిత్రులకు తెలియ జేయునది ఏమనగా మీరు కూడా ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయండని కోరారు. అలాగే కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వాత్సల్య ఫౌండేషన్కు మా అభినందనలు వెంటనే స్పందించి వచ్చిన రక్తదాత భరత్ కు మా కృతజ్ఞతలు తెలియజేస్తూ, మరొక సారి రక్తదాత భరత్ కు హృదయ పూర్వక ధన్యవాదాల తెలిపారు.

# అభిమానుల మధ్య ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



**- 83 సార్లు రక్తదానం చేసి అభిమానం చాటుకున్న దురిశేటి అరుణ్ తేజ చారి:**

వేములవాడ, ఆగస్టు 22, (నిజం చెపుతాం)వేములవాడలో మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా మెగా అభిమానులు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా రక్త ధాతలు దురిశేటి అరుణ్ తేజచారీ (83 సార్లు), బొజ్జ సోజన్ (20సార్లు), బాణాల గోపి (16సార్లు ), మామిడల విజయ్ (11సార్లు ), మిగుతా అభిమానులు రక్తదానం చేసారు. చిరంజీవి పుట్టి నరోజు సందర్భంగా రక్తదానం తోపాటు చెట్లు నాటడం జరిగింది.

## ఎస్సీ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా భారత్ బంద్ కు మద్దతు తెలిపిన దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రెడ్డి మల్ల పార్వతి




మహేశ్వరం, ఆగస్టు 22 నిజం, న్యూస్ ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు తీర్పుకు సవాలు చేస్తూ నిరసనకు దిగిన తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య కు దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రెడ్డి మల్ల పార్వతి సంపూర్ణ మద్దతు తెలిపారు. అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ లో అరెస్టు అయిన చెన్నయ్య కు ఆమె మహిళా సంఘం నాయకు రాలతో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ తీర్పుకు వ్యతిరేకంగా తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను పునరాలోచించాలని ఆమె అన్నారు. దళితుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడానికి బిజెపి ప్రభుత్వం వర్గీకరణ పేరుతో నాటకాలు ఆడుతుందని ఆమె ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై అది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాదని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన తీర్పని ఆమె పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి దళితుల మీద ప్రేమ ఉంటే ఎస్సీల వాటా ఎంతనో తేల్చాలని ఆ తర్వాతనే రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఒక కమిటీని నియమించి అన్ని కులాలకు న్యాయం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం జేఏసీ వైస్ చైర్మన్ స్వరూపారాణి, లలిత, రాములమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్లను కూడా మోసం చేసిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి

### - రైతు నిరసన దీక్షలో కేటీఆర్





చేవెళ్ల, ఆగస్టు 22 (నిజం న్యూస్) :దేవుళ్లను కూడా మోసం చేసిన దుర్మార్గుడు అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రైతు రుణమాఫీపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు నిరసనలు చేపట్టారు. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు చేపట్టిన రైతు నిరసన దీక్షలో కేటీఆర్ మాజీ మంత్రి, మాజీ హెూంమంత్రి మహముద్ అలీ, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు నిర్వహించిన నిరసన దీక్ష ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్ష వేదికపైన ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రుణమాఫీపై ఆధార్ కార్డు, రేషన్ కార్డు అంటూ వివిధ కోతలు విధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో లేని ఆధార్, రేషన్ కార్డు సమస్యలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయో ఆలోచించాలని అన్నారు. రైతులను బ్యాంకు, వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లి అడగడానికి వారు ఓట్లు వేసింది బ్యాంకు, వ్యవసాయ అధికారులకు కాదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రియల్ ఎస్టేట్ ఆగమైందన్నారు. ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఓట్లు వేసి అమలు చేయకుండా దైవ ద్రోహానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సచివాలయంలో లంకె బిందెలు ఉంటాయనుకున్నాడు, కానీ అవి లేవు. రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో సమావేశం పెట్టుకున్నాడు. 2లక్షల రుణమాఫీ కోసం రూ.49 వేల కోట్లు కావాలని బ్యాంకర్లు చెప్పారన్నారు. మంత్రివర్గ సమావేశంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అని తీర్మానించుకున్నారని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు మాత్రం రుణమాఫీకి రూ.26 వేల కోట్లు కేటాయించారని అన్నారు. దీంతో తప్పించుకునేందుకు చావు తెలివితేటలు స్టార్ట్ చేయటం మొదలు పెట్టాడని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నాటికి ఇక ప్రజలు తనను నమ్మరని భావించి ఎక్కడికి పోతే అక్కడ దేవుళ్ల మీద ఒట్టేసి ఆగస్ట్ 15 కు రుణమాఫీ చేస్తానని చెప్పాడని, ఆగస్టు 15 పోయింది, రుణ మాఫీ కాలేదన్నారు. దేవుళ్లను కూడా రేవంత్ రెడ్డి మోసం చేసిండని మండిపడ్డారు. హామీల అమలు గురించి అడిగితే నిండు శాసనసభలో సబితా ఇంద్రారెడ్డిని అవమానించి కంటతడి పెట్టించారని విమర్శించారు. రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లికి వెళ్లిన మహిళ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అనుచరులు దాడి చేయడం దారుణమన్నారు. రైతులు రుణమాఫీ విషయంలో ఊరుకుంటే రైతుబంధు విషయంలో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. గ్రామాల్లో రైతులంతా కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇది మొదటి అడుగు మాత్రమేనని అన్నారు. ఏలాంటి కొర్రిలు, కోతలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేసేదాక వదిలి పేట్టే ప్రసక్తేలేదని అన్నారు. ఈ రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, నాగేందర్ గౌడ్, షాబాద్ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ కనీస వేతనాల మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ, బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు స్వప్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు రాంరెడ్డి, దేశమోళ్ల ఆంజనేయులు, కర్నె శివప్రసాద్, దండు సత్యం, వెంకటేష్, నర్సిములు, చందు, అంజన్ గౌడ్, వీరాస్వామి, వీరాంజనేయులు, పాండు, యువ నాయకులు చటారి దశరథ్, సందీప్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు మానవాళికి జీవనాధారం

### - ఎంపీడీవో శైలజ రెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 22 నిజం, న్యూస్ ప్రతినిధి : మొక్కలు మానవాళికి జీవనాధారం అని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మొక్కలను పెంచాలని అన్నారు. తద్వారా ఆక్సిజన్ పెరిగి ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటి వాటిని కాపాడాలని ఆమె సూచించారు. పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరంగా ఉంటాయని అన్నారు. కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు.

## మాడ్గులలో కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ నాయకుల ధర్నా



మాడ్గుల ఆగస్టు 22 (నిజం చెపుతాం)మండల కేంద్రమైన మాడ్గులలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల రెవెన్యూ కార్యాలయం, రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేయడం పట్ల తాజా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోర్ర శంకర్ నాయక్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో గెలిచి 9 నెలలు కావస్తున్న రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ కాలేదని గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని హామీ ఇచ్చి పూర్తిగా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.గెలిచిన తర్వాత మూడు దాపాలు గా రుణమాఫీ చేసినప్పటికీ ఇంకా రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు చాలామంది ఉన్నారని .మిగతా రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని ఇంకా సరిగా చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ గవర్నమెంట్ రైతులను మోసం చేసిందని టిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగాయి. ధర్నా అనంతరం రైతన్న సమస్యల పరిష్కారం గురించి డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ కు నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ పార్టీ అధ్యక్షులు గౌని లాలయ్య గౌడ్, మండల సీనియర్ నాయకులు చిత్తాపురం నిరంజన్,మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, సురమల్ల సత్తయ్య,కోరుకోరు తిరుపతయ్య మండల సీనియర్ నాయకులు ఆరోగ్య రెడ్డి,సూరమళ్ళ చెన్నయ్య ,కట్ట యాదయ్య,బద్య నాయక్,లకుపతి,యువజన విభాగం నాయకులు చిత్తాపురం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో ఘనంగా బోనాలు




మహేశ్వరం, ఆగస్టు 22 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో గురువారం బోనాల పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పోతరాజుల నృత్యాలతో డప్పు దరువులతో గ్రామ దేవతలకు ఉదయం నుండి మహిళలు పోచమ్మ, మైసమ్మ గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగలను పురస్కరించుకొని సీఐ వెంకటేశ్వర్లు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాలీవీరా నాయక్ గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

### - రుణమాఫీ పై నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

### - టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్.



మహేశ్వరం, ఆగస్టు 22 నిజం, న్యూస్ ప్రతినిధి:ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రుణమాఫీ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రైతులతో కలిసి మహేశ్వరంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ పేరుతో తెలంగాణలో ఉన్న రైతులను కాంగ్రెస్ పార్టీ మభ్య పెట్టడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికలు ముగిసిన తర్వాత మరొక మాటతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలక్షేపం చేస్తున్న సర్కారుపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వము ఏర్పాటై తొమ్మిది నెలలు గడుస్తున్న గ్రామాలలో, మండలాలలో ఏ ఒక్క పనులు కూడా ఇంతవరకు జరుగలేవని ఆయన అన్నారు. రుణమాఫీ ఎప్పుడూ అవుతదని రైతులు వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. రైతుబంధు రైతు రుణమాఫీ లేక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు థామస్ రెడ్డి, మెగావత్ రాజు నాయక్, మంత్రి రాజేష్, గుత్తి పాండు, మోతిలాల్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, మాజీ ఎంపిటిసి నడికుడి రమేష్, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, సప్పిడి రాజు ముదిరాజ్, పెంట మాల సురేష్, దయ్యాల శీను, రాయప్ప, పోతుల నర్సింగ్ పటేల్, మాజీ సర్పంచ్ ఆనందం, సంజీవ, మహేందర్, రవీందర్ నాయక్, దేవ్లా నాయక్, సంజయ్, సలీం, హాజీ బాబా, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్, కటికల శ్రీనివాస్, మిద్దింటి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ధర్నాలలో రైతులు లేరు...

### - కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం, ఆగస్టు 22 నిజం, న్యూస్ ప్రతినిధి:టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాలలో రైతులు లేరని పార్టీ కార్యకర్తలే ఉన్నారని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈరోజు నిర్వహించిన ధర్నాలలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో సహా రాజకీయ నిరుద్యోగులే ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలలో అన్నదాతలు గుర్తుకురాని టిఆర్ఎస్ పార్టీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నదాతలు ఎందుకు గుర్తుకు వచ్చారని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కారు కూతలు, డ్రామాలు ఆపి రైతు రుణమాఫీ పై అవగాహన పెంచుకోవాలని ఆయన హితవు పలికారు. రూపాయలు రెండు లక్షల వరకు తప్పకుండా ఏకకాలంలో రుణ మాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలలో ఉనికి కోల్పోవడంతో రైతుల ధర్నాల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. బ్యాంకు అకౌంట్, పాస్ బుక్, ఆధార్ లలో ఉన్న పేర్ల మధ్య తేడాలు ఉండడంతో టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఏర్పడి కొందరికి రుణమాఫీ ఆగిందని ఆయన అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులకు, వ్యవసాయ అధికారులకు తిరిగి అప్లికేషన్లు అందజేయాలని ఆయన రైతులను కోరారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు. మతిభ్రమించిన టిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈరోజు నిర్వహించిన ధర్నాలలో రైతులు లేకుండా రాజకీయ నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజులను చేయడానికి రుణమాఫీ కార్యక్రమాన్ని చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ కార్యక్రమాన్ని హర్షించేది పోయి ఓర్వలేక ధర్నాలకు దిగుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వం పై బురదజల్లే ఆరోపణలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య సన్మానించిన ఆదివాసి సంఘ నాయకులు



భద్రాచలం ఆగస్టు 22 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మొదటిసారి విచ్చేసిన తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్యను ఆదివాసి సంఘ నాయకులు భద్రాచలం మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, మాజీ జెడ్పిటిసిగుండు శరత్ ఆదివాసి నాయకులు కొరసా చిట్టిబాబు దొర, చిచ్చడి సత్యనారాయణమూర్తి శాలువా కప్పి సన్మానించారు.గురువారం నాడుభద్రాచల పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్మాన సభ కు హాజరై నియోజకవర్గంలో ఆదివాసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనికోరారు.ఆదివాసీ నాయకులు కోర్స చిట్టి బాబూదొర, సత్యనారాయణ మూర్తి,కనితి రాధా, మీడియం నాగమణి, కంగాల రమణకుమారి, కొరసా రవి, శీలం సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు




మాడ్గుల ఆగస్టు 22 (నిజం చెపుతాం): రైతు రుణమాఫీ పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని మాడ్గుల తాజా మాజీ ఎంపీటీసీ, రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల పోరం తాజా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త పాండు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఆశ చూపి నాలుగు విడతలుగా బ్యాంకు ఖాతాలో జమ చేయడంతో రైతు తీసుకున్న అప్పు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ కింద రైతులకు విడుదల చేసిన నిధులు వడ్డీలకే సరిపోలేదని ఆయన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులకు రైతుబంధు ఇస్తున్నం అనే సాకుతో రాయితీపై ఇవ్వాల్సిన వ్యవసాయ పనిముట్లు,యంత్రాలను ఇవ్వకుండ ఇబ్బందులకు గురిచేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు.రైతుబంధు పేరుతో వందల ఎకరాలు ఉన్న భూసాములకు తప్ప రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని ఆయన అన్నారు.రైతులకు ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ నిధులను రైతు ఖాతాలో జమ చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం వారికి తగదని ఆయన అన్నారు.2 లక్షల రూపాయల రుణమాఫీ అందని రైతుల కొరకు మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆయన అన్నారు.రైతు భరోసా అర్హులైన రైతులకే ఎకరానికి 15000 అందించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రైతుల అభ్యంతరాలు స్వీకరిస్తుందని ఈ ప్రక్రియ ముగియగానే రైతు భరోసా కింద అర్హులైన రైతులకు నేరుగా 15000 రూపాయలు రైతు ఖాతాలో త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోలు దర్శన్, తోలు రాజు, సింగ వెంకటయ్య, తోలు జంగయ్య, దర్శనం శివ, తోలు యాదగిరి, చాట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్ లో ఆయుర్వేద వైద్య శిబిరం



మాడ్గుల ఆగష్టు 22(నిజం చెపుతాం): ఇర్విన్ గ్రామానికి సమీపంలోని వివిధ గ్రామాల వయో వృద్దులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఇర్విన్ ఆయుర్వేద వైద్యశాల వైద్య అధికారి డాక్టర్ రేణుక ఆధ్వర్యంలో గురువారం వైద్యశాల ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో మోకాళ్ళ నొప్పులు, శ్వాస కోశ వ్యాధులకు,గ్యాస్ ట్రబుల్,చర్మ వ్యాధుల తోపాటు తదితర సమస్యలతో వచ్చిన వృద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వయోవృద్ధులకు ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు సూచించారు.ఈ వైద్య శిబిరంలో వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ గాయత్రి,ఫార్మసిస్ట్ శశికల తదితరులు పాల్గొన్నారు.

## పాత రెడ్డిపాలెం గ్రామం లో పేకాట స్టావారాలపై పోలీస్ ల దాడి



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 22(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారంలో పాత రెడ్డిపాలెం గ్రామ శివారులో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజకుమార్ పేకాట స్థావరాలపై దాడులు ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులు దొరికారు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వారి వద్ద నుంచి 6,100 నగదు, 8 మోటర్ సైకిల్స్, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు మిగతా కొంత మంది పరార్ లో ఉన్న వెంకట్రావుపేట గ్రామానికి చెందిన వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది.